వేదనిధి యోజనా

శ్రీగణపతి సచ్చిదానన్ద వేద పాఠశాలా రజతోత్సవ గ్రన్థమాలా - 1

# అధ్యయన ప్రవేశిక

అవధూత దత్త పీఠమ్

శ్రీగణపతి సచ్చిదానన్ద ఆశ్రమః

దత్తనగరమ్, మైసూరు 570025

జయ గురు దత్త శ్రీగురుదత్త

అవధూత దత్తపీఠాధీశ్వరులు పరమపూజ్య

# శ్రీగణపతి సచ్చిదానన్ద స్వామీజీవారి

# అనుగ్రహ సందేశము

# ఉపోద్ఘాతము

**వేదాక్షరాణి యావన్తి పఠితాని ద్విజాతిభిః। యావన్తి హరినామాని కీర్తితాని న సంశయః॥**

పవిత్రమైనది వేదరాశి. దీనిలోని ప్రతి అక్షరము పుణ్యప్రదమైనది. ఒక్కొక్క అక్షరమును సక్రమంగా ఉచ్చరిస్తే, ఒక హరినామ కీర్తనతో సమానమని మనకు సంప్రదాయం బోధిస్తున్నది. అటువంటి, వేదమును నిబద్ధంగా, సక్రమంగా ఉచ్చరించాలంటే వేదాంగాల పరిచయం, ముఖ్యంగా శిక్షా శాస్త్రంలో ప్రవేశం అత్యవసరం. ప్రస్తుత కాలంలో, వేదాధ్యయనం చేస్తున్నవారుగానీ, స్మార్తప్రయోగ భాగాలను చదువుకునేవారికి, పాఠం చెప్పేవారికీ కూడ దీనికి సంబంధించిన అవగాహన తగ్గిపోతున్నది. ఫలితంగా అపాక్షరాలు, అపస్వరాలు ఉచ్చరించే పరిస్థితి నెలకొంటున్నది.

శాస్త్ర దృష్ట్యా, ఉపదేశమంటే గురువు ఉపదేశించిన వాక్యాలను శిష్యుడు ఉచ్చరించడమే. ఈ విషయంలో, వైదిక వాఙ్మయ సంప్రదాయాల పరిరక్షణకు, మహర్షులు ఒక అద్భుతమైన వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రమాదవశాన, ఎవరికైన తప్పులు దొర్లవచ్చు కాబట్టి, అందరూ తమ ఉచ్చారణ సక్రమంగా ఉంటున్నదా? వర్ణములు అంటే అక్షరాలు ఎన్ని? వీటి స్థానాలు ఏమిటి? దేశ కాలాలు ఏమిటి? అధ్యయన నియమాలు ఏమిటి? మొదలైన విషయాలను వేదాంగాల ద్వారా బోధించారు. ముఖ్యంగా శిక్షా శాస్త్ర గ్రంథాల ద్వారా, ఈ బోధన జరిగింది.

శిక్ష అంటేనే నేర్పించడం అని అర్థం. అటువంటి శిక్షా గ్రంథాలలో ప్రధానమైనది ప్రతివేద శాఖలోని విశేషాలను వివరించే ఆ వేదముయొక్క ప్రాతిశాఖ్య. వేదాక్షరాల లక్షణమును బోధిస్తున్నది గనుక, దీనిని లక్షణ శాస్త్రమని కూడ పిలుస్తారు. ప్రాతిశాఖ్యతో పాటుగా, ఇతర మహర్షులు క్రోడీకరించిన శిక్షా గ్రంథాలు కూడ అనేకం ఉన్నాయి. అన్నింటికంటే, ప్రధానంగా లోకంలో మూర్ధన్యంగా పరిగణించబడుతున్న గ్రంథము పాణినీయ శిక్ష. దీనిలో అన్ని వేద శాఖలలోని సామాన్య అంశాలను బోధిస్తూ, వర్ణముల సంఖ్యను, ఉత్పత్తి విధానాన్ని తెలిపారు. అయితే, సంస్కృతభాషా ప్రవేశం లేనందువల్ల, అతితక్కువమంది మాత్రమే అత్యవసరమైన ఈ విషయాలను తెలుసుకోగలుగుతున్నారు.

అధ్యయనం అంటే బాగా పొందడమని అర్థం. జ్ఞానాన్ని చక్కగా సంపాదించడమని భావం. అలా అధ్యయనం చేసేవారందరికీ ఉపకరించే సాధారణమైన అంశాలను ప్రస్తుత గ్రంథంలో చేర్చడమైనది. అతి విస్తారంగానూ, అతి సంగ్రహంగానూ కాకుండా అధ్యేతలకు ముఖ్యమైన విషయాలను పరిచయం చేయడమే ఈ గ్రంథముయొక్క ఉద్దేశ్యము. ఈ పరిచయంవల్ల, అధ్యయనములో ప్రవేశం సులభంగా లభిస్తుందని భావిస్తున్నాము. ఇంకా సంగ్రహంగా అధ్యయన నియమాలనూ, నిత్యం అవసరమైన దేశ, కాల విషయాలనుకూడ అధ్యేతలకు పరిచయం చేస్తూ, సద్గురు స్వరూపుడైన పరమేశ్వరుడి అనుగ్రహం అధ్యేతలకు లభించి, అధ్యయన సంప్రదాయం పరిరక్షించబడుతుందని ఆశిస్తున్నాము.

అవధూత దత్తపీఠాధిపతులు, సద్గురువర్యులు శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీవారు స్థాపించిన శ్రీగణపతి సచ్చిదానంద వేదపాఠశాల తన రజతోత్సవాన్ని ఆచరించుకుంటున్న శుభ సందర్భంగా ఈ గ్రంథం వెలువడడం అనల్పసంతోష కారణమని, విన్నవిస్తున్నాము. సంకలన, వ్యాఖ్యానాలలో గుణాలను గురూపదేశ మహిమగా భావించమనీ, దోషాలను మావని మన్నించి, తెలపగలరనీ, అధ్యాపకులకూ, అధ్యేతలకూ మనవి చేస్తున్నాము. మంగళం మహత్.

**శేవధిర్యః పుమర్థానాం షడధ్వాతీత విగ్రహః। రాద్ధాన్తో నిగమార్థానాం ప్రసద్యాద్దత్త సద్గురుః॥**

దత్తాత్రేయ జయంతి **వంశీకృష్ణ ఘనపాఠీ**

**1 డిసెంబర్ 2009** **వేదనిధి సంచాలకః, వ్యాఖ్యాత**

# విషయ సూచిక

1. అక్షర సంఖ్య
2. స్థాన ప్రయత్న వివేకము
3. వర్ణోత్పత్తి విధానము
4. సంజ్ఞా పదముల పరిచయము
5. శబ్దములు
6. ధాతువులు
7. పంచాంగ పఠనం
8. గ్రహ సంచారం
9. దేశ కాల సంకీర్తనం
10. అధ్యయన నియమాలు

**మార్గదర్శక మండలీ**

ప్రేరణ, అధ్యక్షత - పరమపూజ్య అవధూత దత్త పీఠాధీశ్వరాః

**శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి శ్రీచరణాః**

ఉపాధ్యక్షాః - పరమహంస పరివ్రాజకాచార్య

**శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామిచరణాః**

- బ్రహ్మశ్రీ విష్ణుభట్ల సుబ్రహ్మణ్య సలక్షణ ఘనపాఠీ
- కుప్పా వేంకటకృష్ణ మూర్తిః
- బ్రహ్మశ్రీ హరి వీరభద్ర శర్మ ఘనపాఠీ
- బ్రహ్మశ్రీ రాణీ సుబ్బయ్య దీక్షితః
- బ్రహ్మశ్రీ మహాబలయ్య
- బ్రహ్మశ్రీ గంటి గణేశ ప్రసాద అవధానీ
- బ్రహ్మశ్రీ సత్యనారాయణ భట్టః
- బ్రహ్మశ్రీ రాజేశ శాస్త్రీ
- బ్రహ్మశ్రీ హెచ్.వి.ప్రసాద శర్మా - కార్యనిర్వాహకః

**వేదనిధి ముద్రణ కార్యభాజః**

- బ్రహ్మశ్రీ తాడేపల్లి రాఘవేంద్ర అవధానీ
- బ్రహ్మశ్రీ అంశుమాన్ అభ్యంకరః
- శ్రీ వేదాంతం చంద్రశేఖర అవధానీ
- బ్రహ్మశ్రీ దేవ ప్రసాదః
- బ్రహ్మశ్రీ కిశోర శ్యామః
- హరి సీతారామ మూర్తిః
- పాఠశాలా విద్యార్థినః

**అస్య గ్రంథస్య ప్రకాశనే కార్యకర్తారః**

- బ్రహ్మశ్రీ కడియాల సూర్యనారాయణః
- బ్రహ్మశ్రీ గండ్లూరు విశాల ఘనపాఠీ
- బ్రహ్మశ్రీ వరుణ శర్మా

---

**వంశీకృష్ణ ఘనపాఠీ**

సంచాలకః, వ్యాఖ్యాతా చ

శ్రీమహాగణాధిపతయే నమః। శ్రీ మహాసరస్వత్యై నమః। శ్రీగురుభ్యో నమః

వాగీశాద్యా స్సుమనస స్సర్వార్థానా ముపక్రమే।

యన్నత్వా కృతకృత్యాస్స్యు స్తన్నమామి గజాననమ్॥

సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి।

విద్యారమ్భం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా॥

గురుర్బ్రహ్మ గురుర్విష్ణు ర్గురుదేవో మహేశ్వరః।

గురుస్సాక్షాత్ పరంబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః॥

# 1. వర్ణాః (పాణినీయ శిక్షానుసారేణ)

త్రిషష్టి శ్చతుష్షష్టిర్వా వర్ణా శ్శంభుమతే మతాః।

ప్రాకృతే సంస్కృతే చాపి స్వయం ప్రోక్తా స్స్వయంభువా॥

స్వరా వింశతి రేకశ్చ స్పర్శానాం పఞ్చ వింశతిః।

యాదయశ్చ స్మృతా హ్యష్టౌ చత్వారశ్చ యమాస్స్మృతాః॥

అనుస్వారో విసర్గశ్చ ᳵక ᳶపౌ చాపి పరాశ్రితౌ।

దుస్స్పృష్టశ్చేతి విజ్ఞేయో  ఌకారᳶ ప్లుత ఏవ చ॥

## అచః స్వరాః (వింశతి రేకశ్చ— 21)

**అ, ఆ, ఆ$^{3}$ ఇ, ఈ, ఈ$^{3}$ ఉ, ఊ, ఊ$^{3}$ ఋ, ౠ, ౠ$^{3}$**

**ఌ, ఏ, ఏ$^{3}$ ఐ, ఐ$^{3}$ ఓ, ఓ$^{3}$ ఔ, ఔ$^{3}$**

స్పర్శాః (స్పర్శానాం పఞ్చ వింశతిః - 25)

**క వర్గః** **క, ఖ, గ, ఘ, ఙ**

**చ వర్గః** **చ, ఛ, జ, ఝ, ఞ**

**ట వర్గః** **ట, ఠ, డ, ఢ, ణ,**

**త వర్గః** **త, థ, ద, ధ, న**

**ప వర్గః** **ప, ఫ, బ, భ, మ**

యాదయశ్చ స్మృతాహ్యష్టౌ (8)

అన్తస్థాః (4) **య, ర, ల, వ,**

**ఊష్మాణః (4) - శ, ష, స, హ**

యమాః (చత్వారశ్చ యమాస్మృతాః - 4) పలిక్క్నీః, చక్ఖ్నుతుః, అగ్గ్నిః, ఘ్ఘ్నన్తి

అనుస్వారో విసర్గశ్చ। (2) **(అ)ం, (అ)ః**

ᳵక ᳶపౌ చాపి పరాశ్రితౌ। (2) ᳵ(క), ᳶ(ప)

దుస్స్పృష్టశ్చేతి విజ్ఞేయః। (1) **ళ**

ఇకారఙ్ ప్లుత ఏవ చ। (1) **ఇ**$^{3}$

# 1.01 స్థాన ప్రయత్న వివేకః

## (ఔదవ్రజి శిక్షాగ్రంథ మూలకః)

- స్థానాని - అకుహ విసర్జనీయానాం కంఠః। ఇచు యశానాం తాలు। ఋటు రషాణాం మూర్ధా। ఌతు లసానాం దన్తాః। ఉపూపధ్మానీయానా మోష్ఠౌ। ఞమఙణనానాం నాసికా చ। ఏదైతోꣳ కణ్ఠ తాలు। ఓదౌతోꣳ కణ్ఠోష్ఠమ్। వకారస్య దన్తోష్ఠమ్। జిహ్వామూలీయస్య జిహ్వామూలమ్। నాసికానుస్వారస్య। ఇతి స్థానాని।
- ప్రయత్నః - యత్నో ద్విధా। ఆభ్యన్తరో బాహ్యశ్చ। ఆభ్యన్తర ప్రయత్నఆద్య) శ్చతుర్ధా।
- స్పృష్టే షత్స్పృష్ట వివృత సంవృత భేదాత్। తత్ర స్పృష్టం ప్రయతనం స్పర్శానామ్। ఈషత్స్పృష్ట మన్తస్థానామ్। వివృతమూష్మణాం స్వరాణాం చ। హ్రస్వస్యావర్ణస్య ప్రయోగే సంవృతమ్। ప్రక్రియాదశాయాం తు వివృతమేవ।
- బాహ్య ప్రయత్నస్త్వేకాదశధా- వివార స్సంవార శ్శ్వాసో నాదో ఘోషో ఽఘోషో ఽల్ప ప్రాణో మహాప్రాణ ఉదాత్తోఽనుదాత్తః స్వరితశ్చేతి।।
- ఖయాం యమాꣳ ఖయꣳ కꣳ పౌ విసర్గ శ్శర ఏవ చ। ఏతే శ్వాసానుప్రదానా అఘోషాశ్చ వివృణ్వతే।।
- కణ్ఠ, మన్యేతు ఘోషాస్స్యు స్సంవృతా నాదభాగినః। అయుగ్మా వర్గయమగా యణశ్చాల్పాసవ స్స్మృతా।।
- వర్గేష్వాద్యానాం చతుర్ణాం పఞ్చమే పరే, మధ్యే యమో నామ పూర్వసదృశో వర్ణꣳ ప్రాతిశాఖ్యే ప్రసిద్ధః। పలిక్క్నీః। చఖ్ఖ్నతుః। అగ్గ్నిః। ఘ్ఘ్నన్తీత్యత్ర క్రమేణ క ఖ గ ఘేభ్యః పరే తత్సదృశా ఏవ యమాః। తత్ర వర్గానాం ప్రథమ ద్వితీయాꣳ ఖయః, తథా తేషామేవ యమాః, జిహ్వామూలీయోపధ్మానీయౌ, విసర్గశ్శషసా శ్చ - ఇత్యేతేషాం వివారః శ్వాసోఽఘోషశ్చ। అన్యేషాంతు సంవారో నాదో ఘోషశ్చ।
- వర్గాణాం ప్రథమ తృతీయ పఞ్చమాః , ప్రథమ తృతీయ యమౌ యరలవా శ్చాల్పప్రాణాః। అన్యే మహాప్రాణా ఇత్యర్థః। (బాహ్యప్రయత్నాశ్చ యద్యపి సవర్ణసంజ్ఞాయా మనుపయుక్తా స్తథాప్యాన్తరతమ్య పరీక్షాయా ముపయోక్ష్యన్త ఇతి బోధ్యమ్।)
- కాదయో మావసానా స్స్పర్శాః। యరలవా అన్తస్థాః। శషసహా ఊష్మాణః। అచ స్స్వరాః।
- ꣳక ꣳప ఇతి కపాభ్యాం ప్రాగర్ధవిసర్గ సదృశౌ జిహ్వామూలీయోపధ్మానీయౌ। అం అః ఇత్యచః పరావనుస్వార విసర్గౌ।। ఇతి స్థాన ప్రయత్న వివేకః।।

# 1.02 వర్ణోత్పత్తి విధానము

**నమో వాచే యా చోదితా యాచానుదితా, తస్యై వాచే నమః।**

**నమో వాచే, నమో వాచస్పతయే నమ ఋషిభ్యో మన్త్రకృద్భ్యో మన్త్ర పతిభ్యః।**

**పీఠిక**

సృష్టిలోని అన్ని జీవులలోనూ మానవుడే శ్రేష్ఠమైన వాడు అంటారు. ఆ శ్రేష్ఠత్వానికి గల అనేక కారణాలలో బుద్ధి మరియు వాక్కు అత్యంత ముఖ్యమైనటువంటివి. అన్ని జీవులు కొంత ఆలోచన చేస్తాయి మరియు, ఏదో ధ్వని ద్వారా తమ భావాలను పలుకుతూనే ఉంటాయి[1]. అయితే, అనేక రకాల ఆలోచనలను, భావనలను చేసేందుకూ, ఆ భావాలను ఇతరులకు తెలిపేందుకు మనుష్య జాతికి భగవంతుడు ప్రసాదించిన ముఖ్యమైన సాధనమే వాక్కు. ఈ వాక్కు ఉచ్చరించక పూర్వం మూడు దశలలో ఉంటుంది. అవే **పరా, పశ్యన్తీ, మధ్యమా**. ఈ దశలనే వేదం **అనుదితా వాక్** అని వ్యవహరిస్తున్నది. చివరిదైన నాల్గవ దశలోని **వైఖరీ** వాక్కునే మనుష్యులు పలుకుతారు. దీనికే **ఉదితా వాక్** అని పేరు. ఈ **వైఖరీ** వాక్కు వాక్యాలను అవలంబించి ఉంటుంది. వాక్యాలు పదాలను, పదాలు వర్ణాలను అవలంబిస్తాయి. కాబట్టి మనిషి యొక్క భావాలను వ్యక్తం చేయడంలో వర్ణాలు అంటే అక్షరాల యొక్క భూమిక మహత్తరమైనది.

ఈ వర్ణాలు ఏవిధంగా ఉత్పన్నమవుతాయో తెలియాలంటే నిశితమైన పరిశీలనా శక్తి అవసరం. అటువంటి పరిశీలతో పాటుగా తమ తపశ్శక్తిని జోడించిన మహర్షులు వేదానికి అనుబంధంగా శిక్షా వ్యాకరణ గ్రంథాలను రచించారు. వాటిలో పాణిని మహర్షి చేత ప్రణీతమైన పాణినీయ శిక్ష ప్రముఖమైనది. ఆ విషయాలతో పాటుగా ప్రాతిశాఖ్యలో పేర్కొన్న మరికొన్ని విషయాలను ఇకపైన తెలుసుకుందాం.

---

1. **తాం విశ్వరూపాꣳ పశవో వదన్తి।**

2. **చత్వారి వాక్పరిమితా పదాని। తాని విదు ర్బ్రాహ్మణా యే మనీషిణః।**

**గుహా త్రీణి నిహితా నేఙ్గయన్తి। తురీయం వాచో మనుష్యా వదన్తి।**

**ధ్వనిస్స్థానఞ్చ కరణం ప్రయత్నః కాలతా స్వరః।**

**దేవతా జాతిరేతైశ్చ వర్ణో జ్ఞేయో విచక్షణైః।।**

ప్రతి అక్షరమునకు ఎనిమిది లక్షణములుంటాయి. 1. ధ్వని 2. స్థానము (వర్ణము పుట్టే స్థానము) 3. కరణము (వర్ణమును పుట్టించే సాధనము) 4. ప్రయత్నము (ఏ సాధనము, ఎక్కడ ఎలా పనిచేయాలో తెలిపే ప్రయత్నము) 5. కాలము (ఎంతకాలం ఉచ్చరించాలి) 6. స్వరః (అక్షరాన్ని ఏ స్థాయిలో ఉచ్చరించాలి) 7. దేవత (వర్ణానికి అధిదేవత) 8. జాతి (వర్ణముయొక్క తరగతి) . ఈ 8 లక్షణములతో కూడిని వర్ణమును తెలుసుకుని, విద్వాంసుడు పలకాలి. పాణినీయ శిక్షలో స్వరము, కాలము, స్థానము, లోపలి ప్రయత్నము మరియు బయటి ప్రయత్నము అనే ఐదు భాగాలను ప్రధానంగా పేర్కొన్నారు. ఇవి తెలుసుకునే ముందు, వర్ణములు ఎలా ఉత్పన్నమవుతాయో పరిశీలిద్దాం.

## వర్ణోత్పత్తి

ఒక అభిప్రాయాన్ని చెప్పదలచినపుడు జరుగుతున్న ప్రక్రియను గమనిద్దాం. మొదటగా ఆ జీవుడిలోని అంతఃకరణం[3] ప్రబుద్ధమవుతుంది. అంతఃకరణంలోని అహంకారము (తాను చెబుతాను అనే ప్రజ్ఞ) కలిగిన జీవాత్మ బుద్ధితో కలిసి మనస్సును మొదట నియోజిస్తున్నది. అపుడు మనస్సు శరీరములోని అగ్నిని రగులుస్తుంది. ఇలా శరీరములోని వైశ్వానరాగ్ని ప్రబుద్ధమవగా లోపలి ప్రాణవాయువు ప్రేరేపించబడుతుది. ఆ వాయువు ఊపిరితిత్తుల నుండి వెలువడి గండె, కంఠము, నోరు, ముక్కు గుండా వెలువడుతూ అనేక రకాలైన శబ్దములను చేస్తున్నది.

3. **అంతఃకరణం** అంటే అహంకారము, చిత్తము, మనస్సు, బుద్ధి. వీటిని వ్యవహారంలో కలగలుపుగా వాడుతూ ఉంటారు కానీ, సూక్ష్మంగా పరిశీలిస్తే తాను అనే స్ఫురణ కలగడమే అహంకారము. అంతవరకూ జరిగిన సంఘటనలు, సహవాసాలు, విద్య, పరిసరాల కర్మల ప్రభావాన్ని కలిగినదే చిత్తము. పూర్వ వాసనలను లేక సంస్కారాలనుబట్టి ఇలా చేయడమా, లేక మరోలా చేయడమా అనే సంకల్ప వికల్పాలను కలిగియున్నది మనస్సు. నిశ్చయంగా కర్తవ్యాన్ని నిర్ధారణ చేసేది బుద్ధి).

అత్యంత వేగవంతమైన ఈ సూక్ష్మప్రక్రియ మిల్లీసెకన్లలో జరుగుతున్నందువల్ల గుర్తించడం చాలా కష్టసాధ్యమైన విషయం. లోపలినుండి పైకి ఎగసిన ప్రాణవాయువు అంగిడి వరకు వస్తుండగా పలకవసిన వర్ణాలను బట్టి మనస్సు నోటిలోని భాగాలను వినియోగిస్తున్నది.

**స్థానము**

నోటిలోని భాగాలలోనూ, నాసికలోనూ, కంఠములోనూ ఎక్కడైతే వాయు సంచారానికి అనువు కలుగుతున్నదో ఆ భాగమును (వర్ణ) **స్థానము**[5] అని అన్నారు.

అచ్చుల యొక్క ఉచ్చారణలో, నోటిలోని ఏ భాగము వద్దకు, మరో భాగము సమీపముగా చేరుతున్నదో - ఆ మొదటి భాగము అచ్చు యొక్క స్థానము అవుతుంది. అంటే దేనివద్ద ముఖ్యంగా వర్ణోత్పత్తి కలుగుతున్నదో అది స్థానము. దేనికి ఎక్కువ కదలిక ఉన్నదో లేక దేనియొక్కభంగిమ వల్ల పరోక్షంగా వర్ణోత్పత్తి కలుగుతుందో అది కరణము అని గ్రహించాలి. (ఎందుకంటే అచ్చుల ఉత్పత్తికి స్పర్శ అవసరం లేదు).

ఇక హల్లుల ఉచ్చారణలో - నోటిలోని ఏ భాగమునందు స్పర్శ కలుగుతుందో అదే హల్లు యొక్క స్థానము అనబడుతుంది. శ, ష, స, హ వర్ణాల విషయంలో స్థాన కరణ స్పర్శ దాదాపుగా ఉండదు. మిగనిలిన అన్ని హల్లులకు స్థాన - కరణముల స్పర్శ ఇంచుమించుగా ఉంటుంది.

**అష్టౌ స్థానాని వర్ణానాం ఉరః కణ్ఠశ్శిరస్తథా। జిహ్వామూలఞ్చ దన్తాశ్చ నాసికోష్ఠౌ చ తాలు చ।।**

ఈ ఎనిమిది వర్ణోత్పత్తి స్థానాలను పాణినీయ శిక్ష ఇలా బోధిస్తోంది. 1. ఉరః (ఉరము లేదా (గుండె), 2. కంఠము 3. జిహ్వామూలము 4. దన్తములు 5. ముక్కు 6. పెదవులు 7. నాలుక 8. దవడలు

సూచన - నోటిలోని అంతర్భాగాలైన దన్తములు, జిహ్వామూలము, బుగ్గలు, పెదవులు ఈ నాల్గిటిని కలిపి ముఖము అనెడి ఒకే స్థానముగా ప్రాతిశాఖ్యకారులు పేర్కొన్నారు. వీరి లెక్కప్రకారంగా స్థానములు ఐదే[6].

5. **స్వరాణాం యత్రోపసంహార స్తత్స్థానమ్** (త్రై.ప్రా. 2 – 31)। **అన్యేషాన్తు యత్ర స్పర్శనం తత్స్థానమ్** ( 2 – 33)

6. త్రై.ప్రా. 2 – 3 **తస్య ప్రాతిశ్రుత్కాని భవన్త్యురః కంఠశ్శిరో ముఖం నాసికే ఇతి।**

**కరణము**

వర్ణము పుట్టే స్థానములో, వాయువు సంచరించే సమయంలో మరో భాగము కూడా కదులుతుంది. ఇలా కదిలే భాగమే వర్ణోత్పత్తికి సాధనమవుతుంది. దీనిని [7]**కరణము** అన్నారు.

(అచ్చుల విషయంలో, ఏ భాగము వద్దకు మరో భాగము సమీపముగా చేరుతున్నదో ఆ మొదటి భాగము అచ్చు యొక్క స్థానము అవుతుందని తెలుసుకున్నాం.) అంటే నోటిలోని ఏ భాగానికి తక్కువ కదలిక ఉన్నదో అది స్థానమనీ, నోటిలోని ఏ భాగానికి ఎక్కువ కదలిక ఉన్నదో అదే **కరణమనీ** గ్రహించాలి. హల్లుల విషయంలో దేని చేత స్థానము స్పృశించబడుతున్నదో అది హల్లులకు [8]కరణమవుతుంది.

అన్ని వర్ణముల ఉచ్చరాణలోనూ ప్రధానమైన కరణము నాలుక. ఏ ఎముకా లేకుండా నరములు కండరములు మాత్రమే కలిగిన ఈ నాలుకతో పాటుగా, నోటిలోపలి భాగములు కూడా వర్ణోత్పత్తికి ఉపకరిస్తాయి. ఇంకా విపులంగా చెప్పాలంటే 1. జిహ్వామధ్యము (నాలుక మధ్యభాగము) 2. జిహ్వాగ్రము (నాలుక చివర) 3. జిహ్వాతలము (నాలుక కిందిభాగము)4. పెదవులు 5. దన్తమూలము 6. దన్తాగ్రము (దన్తముల చివర) 7. దవడలు 8. జిహ్వామూలము మొదలయిన నోటిలోని అంతర్భాగములను కరణములని పేర్కొనవచ్చు.

**ప్రయత్నము**

వర్ణోత్పత్తి నిమిత్తంగా స్థాన - కరణముల సంబంధమూ, ఆయా కదలికలూ, **ప్రయత్నములు** అనబడుతున్నాయి. ఈ ప్రయత్నము రెండు రకములుగా ఉన్నది.

1) లోపలి ప్రయత్నము 2) బయటి ప్రయత్నము.

లోపలి ప్రయత్నమును **ఆభ్యన్తర ప్రయత్నము** అంటారు. పెదవుల నుండి మొదలుకొని కొండ నాలుకను దాటి కంఠ ద్వారము వరకు ఉన్న భాగమును నోరు, ఆస్యము, వక్త్రము మొదలయిన పేర్లతో

**7. యదుప సꣳహరతి తత్కరణమ్। (తై.ప్రా. 2 – 32),। 8. యేన స్పర్శయతి తత్కరణమ్॥ (తై.ప్రా. 2 – 34)**

శిక్షాశాస్త్రకారులు వ్యవహరిస్తారు. లోపలి ప్రయత్నము అంటే నోటి లోపలి భాగములలో జరిగేది అని అర్థము. దీనికి బయటగా కంఠద్వారము వద్ద జరిగే ప్రయత్నమును **బాహ్యప్రయత్నము** అంటారు. (అంతే గానీ, బాహ్యము అంటే పెదవుల బయట ఎక్కడో జరుగుతున్నది అని కాదు).

లోపలి నుండి వెలువడిన వాయువు నోటిలోని స్థానాలలో సంచరిస్తూ ఇతర కరణాల ద్వారా ప్రభావితమవుతుందని చెప్పుకున్నాం. అక్కడనుండి మరలి వస్తున్న వాయువు తిరిగి కంఠద్వారము గుండా ధ్వని పేటికను చేరి వర్ణములను పుట్టిస్తున్నది.

వాయువు ధ్వని పేటికను చేరేబోతున్నపుడు కంఠద్వారము వద్ద జరిగే ప్రక్రియలను మరియు ఆ తరువాత ధ్వని పేటికలో జరిగే ప్రక్రియలను బాహ్యప్రయత్నములు అంటారు.

కంఠద్వారము వద్ద వర్ణము యొక్క ఉత్పత్తి పూర్తి అవగానే ఆ వర్ణానికి సంబంధించిన స్థాయిని ధ్వనిపేటిక జోడిస్తుంది. ఈ స్థాయినే స్వరము అంటారు. ఈ స్వరముతో కూడినటువంటి వర్ణము ఎంతసేపు ఉచ్చరింపబడితే ఆ నిడివిని కాలము అంటారు.

ప్రయత్నము అనే పదమును లోకంలో సామాన్యమైన అర్థములో, ఏదైనా ఒక పని జరుగుతుందనే అభిప్రాయంలో ఉపయోగిస్తారు. అయితే, ఈ శాస్త్రంలో ప్రయత్నమనే పదం ఆభ్యంతర ప్రయత్నానికి గుర్తుగానూ, వర్ణోచ్చారణకై నోటిలోని భాగాలు చేసే సామాన్య ప్రకియకు గుర్తుగానూ రెండు రకాలుగానూ ఉపయోగిస్తున్నారు. (ఆభ్యన్తర అనే అభిప్రాయంలో ప్రయత్న పదానికి నిర్వచనం - ప్రారంభికమైన యత్నము అని.) ఇందువల్ల వర్ణోత్పత్తిలో మొదట ఆభ్యంతర ప్రయత్నము జరుగుతుందనీ, తరువాత బాహ్యప్రయత్నము వల్ల తుది మెరుగులు దిద్దుకుని వర్ణము రూపొందుతుందనీ తెలుసుకోవాలి.

ఆభ్యన్తర ప్రయత్నములు నాలుగు. 1 **స్పృష్ట ప్రయత్నము** అంటే స్పర్శకలిగే ప్రయత్నము. 2 **ఈషత్స్పృష్టము** అంటే కొద్దిపాటి స్పర్శకలది. 3. **వివృతము** అంటే తెరుచుకున్నది. 4. **సంవృతము** అంటే మూసుకున్నది.

ఈ విషయములు మనకు బాగా అర్థం కావాలంటే, పిల్లనగోవిని (వేణువును) ఉదాహరణగా తీసుకోవాలి. అక్కడ, కొన్ని రంధ్రాలను మూయడం మరియు తెరవడం అనే ప్రయోగాల వల్ల ధ్వని భేదాలు ఎలా కలుగుతాయో మనకు స్పష్టంగా తెలుస్తున్నది.

**బాహ్యప్రయత్నములు లేక అనుప్రదానము –**

బాహ్యప్రయత్నములు పదకొండు 1. వివారము 2 సంవారము 3 శ్వాస 4 నాదము 5 ఘోషము 6 అఘోషము 7 అల్పప్రాణము 8 మహాప్రాణము 9 ఉదాత్తము 10 అనుదాత్తము 11 స్వరము.

(వీటితో పాటుగా అర్క అనే అవాంతర భేదాన్ని వ్యాసశిక్షలో ప్రస్తావించారు).

గుండె నుండి వెలువడిన వాయువు ఆయాస్థానములలో సంచరించి తిరిగి కంఠద్వారము గుండా ధ్వనిపేటికను చేరుతుందని చెప్పుకున్నాం. కంఠద్వారము వద్ద జరిగే ప్రధానమైన ప్రక్రియలు రెండు.

1. **సంవారము**

కంఠద్వారము కొంత మూసుకొనుటను **సంవారము** అని అంటారు. సంవారము వల్ల **నాదము, ఘోష** అనే ధ్వని భేదములు కలుగుతున్నాయి. (వ్యాకరణశాస్త్రములో ఈ ఘోష వర్ణములకు హశ్ అనే ప్రత్యాహార సంజ్ఞను ఏర్పరిచారు. )

ఘోష అంటే శబ్దము. ఇతర వర్ణముల కంటే అధికతరమైన శబ్దమును కలిగియున్నందు వలన వీటికి **ఘోషలు**[9] అనే పేరు కలిగింది. ప్రతి వర్గలోనూ చివరి మూడు అక్షరములు, య,ర, ల, వ వర్ణములు (అంతస్థలు), హకారము - ఈ అక్షరములు **ఘోష, నాద, సంవార** ప్రయత్నములు కలిగియున్నాయి.

2. **వివారము**

కంఠద్వారము. కొంత తెరుచుకొనుటను **వివారము** అంటారు. ఈ వివారము వల్ల **అఘోష, శ్వాస** అనే ధ్వని భేదములు కలుగుతున్నాయి. ఘోష కానిది **అఘోష**. అఘోష అంటే ఘోష కంటే తక్కువ శబ్దమును గలది అని భావము. (వీటికి వ్యాకరణ శాస్త్రంలో ఖర్ అనే ప్రత్యాహార సంజ్ఞను ఏర్పరిచారు.)

---

9. తై.ప్రా. 1 – 14 **వ్యఞ్జన శేషో ఘోషవాన్।**

వర్గలలో మొదటి రెండు అక్షరములు శ, ష , స వర్ణములు మరియు [10]విసర్గలను **అఘోషలు**[11] అని అంటారు. వీటిలో కూడ ప్రథమ వర్ణముకంటే, రెండవ వర్ణమునకు అధికంగా శ్వాస ప్రయత్నము అవసరమవుతుంది.[12]

గమనించదగిన మరో అంశం ఏమిటంటే అఘోష అయిన విసర్గ, సన్ధిలో అఘోష వర్ణములతో కలిస్తే మరో అఘోషరూపాన్నే పొందుతుంది. ఘోషవర్ణములతో కలిస్తే ఘోషకు అనుగుణంగా ఉకారంగా మారుతుంది.

**హకార ప్రయత్నము**

కంఠద్వారము తెరుచుకొనుట, మూసుకొనుటల కంటే విభిన్నంగా ఉండే మధ్యస్థితిని హకారము[13] అనే ప్రాతిశాఖ్య వర్ణిస్తున్నది. ఈ హకారము అనే ప్రయత్నము శిక్షాగ్రంథాలలో వర్ణించిన వివార, శ్వాస, మహాప్రాణ అఘోషలలో అంతర్భాగమే అయినా, ప్రాతిశాఖ్యలో మాత్రం మరింత సూక్ష్మంగా దానిని వర్ణిస్తూ, వర్గలలో నాల్గవ అక్షరము మరియు **హవర్ణము** – ఈ హకార ప్రయత్నమును[14] కలిగిఉంటాయని చెప్పారు.

**అర్క** అర్క అనే ప్రయత్నము వ్యాసశిక్షలో విశేషంగా వర్ణించబడినది. సంవార ప్రయత్నముకంటే కాస్త తక్కువ మూసుకొనే బాహ్య ప్రయత్నమును అర్క అని వ్యాసశిక్షాకారులు వ్యవహరించారు.

**అనుప్రదానము**

నోటి నుండి ధ్వని పేటికను చేరబోతున్న వాయువును, పిదప వదిలిపెడుతున్నందువల్ల దీనిని **అనుప్రదానము** అని కూడా అంటారు.

---

10. **ఊష్మవిసర్జనీయ ప్రథమ ద్వితీయా అఘోషాః।** (త్రై.ప్రా. 1– 12)

11. **భూయా న్ప్రథమేభ్యోఽన్యేషు।** (ప్రా. 2-11) 12. **మధ్యే హకారః।** (త్రై ప్ర 2 - 6)

13. **పైన చెప్పబోయే విసర్గయొక్క రూపాంతరాలైన జిహ్వామూలీయ. ఉపధ్మానీయాలు కూడా ఈ కోవకే చెందుతాయి.**

14. గమనిక - హకారము అనే వర్ణమునూ, హకారము అనే ప్రయత్నమును వేరువేరుగా ప్రాతిశాఖ్య పేర్కొంటున్నది. వ్యాకరణములో కూడా. **ఝయో హోఽన్యతరస్యాం** అనే పూర్వసవర్ణసంధి సూత్రము కూడా ఈ సంబంధాన్ని సూచిస్తున్నది.

అంటే హృదయము నుండి వెలువడుతున్నపుడు కాకుండా, తరువాతి స్థాయిలో నోటి నుండి తిరిగి వచ్చేటపుడు అవసరమైన మేరకు నియంత్రిస్తూ, ఊపిరిని - అంటే గాలిని ఇచ్చుట వల్ల ఆయా వర్ణాలు జనిస్తున్నాయని అభిప్రాయము. ఇందువల్లే బాహ్యప్రయత్నము చాలా ముఖ్యమైనదనీ, దీనిలోని సంవార, వివార, హకార (అర్క) ప్రయత్నములను అనుసరించే వర్ణముల నైజము[15] (స్వభావము) ఉంటుందని ప్రాతిశాఖ్య మొదలైన లక్షణ గ్రంథాలు స్పష్టం చేస్తోంది.

**అల్పప్రాణ మహాప్రాణములు**

సమానమైన ఆభ్యాన్తర బాహ్యప్రయత్నములు కలిగినప్పటికీ ఒకసారి వదిలే గాలి మోతాదులోని హెచ్చుతగ్గుల వల్ల కూడా వర్ణములు మారతాయి. ఉదా - క - ఖ, గ – ఘ, చ - ఛ.

తక్కువ మోతాదులో గాలిని వదిలితే దానిని **అల్పప్రాణ**మనీ, ఎక్కువ మోతాదులో గాలిని వదిలితే దానిని **మహాప్రాణ**మని అంటారు. ఉదా – ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ, హ కారములు మహాప్రాణములు. మిగిలినవన్నీ అల్పప్రాణములు.

**స్వరము**

పైన పేర్కొన్న ఎనిమిదిరకాల బాహ్యప్రయత్నముల తరువాత వాయువు ధ్వనిపేటికలోకి ప్రవేశించినపుడు అనేక స్థాయిలలో ధ్వనిస్తుంది. ఈ ధ్వనిప్రకారమునే స్వరము అంటారు. ఈ ధ్వని సాపేక్షముగా ఉంటుంది. ధ్వనిపేటికలోని పై భాగములలో ధ్వనిస్తే పై స్థాయిలో వర్ణము వినపడుతుంది. కింది భాగములలో ధ్వనిస్తే కింది స్థాయిలో వర్ణము వినపడుతుంది. (స్వరం ఉచ్చరించేటప్పుడు, గొంతుపై వేలు ఉంచుకుంటే, ఈ భేదాన్ని గమనించ వచ్చు.)

పై స్థాయి స్వరమును [16]**ఉదాత్త**మనీ, కింది స్థాయి స్వరమును [17]**అనుదాత్త**మనీ పిలుస్తారు. ఈ రెండిటి సమ్మిశ్రమని శాస్త్రగ్రంథాలచే తెలపబడిన స్వరమే **స్వరితము**.

15. **తా వర్ణ ప్రకృతయః** (తై. ప్రా. 2 - 7)।

16. **ఉచ్చైరుదాత్తః। 17. నీచైరనుదాత్తః। 18. సమాహార స్వరితః।।** తై.ప్రా. 1 - 38—40)

ఈ **స్వరితము**లోని మొదటి భాగము ఉదాత్తమనీ, తరువాతి భాగము అనుదాత్తమనీ[19] శిక్షాగ్రంథాలు వివరించాయి. ఈ విషయము  స్వరసంధులలో వచ్చే కంపములో మరింత స్పష్టంగా తెలుస్తుంది.  ఉదా – సో1(ఓ)ఽరోగ్ ఽభవత్।

ప్రాతిశాఖ్యలో స్వరితము గురించి మరింత స్పష్టమైన వివరణ ఉన్నది.  స్వరితము యొక్క మొదటి సగభాగము ఉదాత్తతర శ్రుతిలో (ఉదాత్తముకంటే పై స్థాయిలో) వినపడుతుందనీ[20], మిగిలిన సగభాగము ఉదాత్తస్థాయిలోనే ఉంటుందని[21] కూడ వివరణ ఇచ్చారు. ఉదా - **సమాః।**

**కాలము**

ఈ స్వరములన్నీ వర్ణములను ఆశ్రయించి ఉంటాయి. వర్ణము ఎంత సేపు ఉచ్చరిస్తే దానిని బట్టి కాలము నిర్ణయించ బడుతుంది. ఒక రెప్పపాటు కాలమును ఒకమాత్రాకాలమని, దానికి రెండు రెట్లు అయితే ద్విమాత్రాకాలమని, మూడురెట్లు అయితే త్రిమాత్రా కాలమని, నాలుగు రెట్లు అయితే చతుర్మాత్రా కాలమని పరిగణించారు. (వీటికి **హ్రస్వ, దీర్ఘ, ప్లుత, రంగములు** అనే సంజ్ఞలను తెలుసుకోబోతున్నాం.) ఈ మాత్రాకాలమును బట్టి కూడ స్వరములు ఆధారపడి ఉంటాయి.

స్వరితము ద్విమాత్రాకాలము కలిగిన వర్ణమును ఆశ్రయిస్తే ( ఉదా - ఆ, ఈ, ఊ) దానిని **దీర్ఘస్వరితము** అంటారు. ఈ దీర్ఘస్వరితములో పైన చెప్పిన **ఉదాత్తతర స్థాయి** (ఉదాత్తము కంటే పై స్థాయి) మరియు **ఉదాత్త సమస్థాయి** (ఉదాత్తముతో సమమైన స్థాయి) స్పష్టంగా తెలుస్తాయి. స్వరితము ఏక మాత్రను కలిగిన వర్ణమును ఆశ్రయిస్తే, అపుడు ఉదాత్తము కంటే పై స్థాయిలోనే (ఉదాత్తతరంగా) ఉచ్చరించబడుతున్నది.[22]

---

19. **తస్యాదిత ఉదాత్త మర్ధహ్రస్వమ్।** (పా.సూ.)

20. **తస్యాది రుచ్చైస్తరా ముదాత్తా దనన్తరే యావర్ధꣳ హ్రస్వస్య। 21. ఉదాత్తసమ శ్శేషః।** (తై.ప్రా. 1 - 42, 43)

**22. సర్వꣳ ప్రవణ ఇత్యేకే।**

**స్వర వ్యఞ్జన సంబన్ధము** స్వరము అనేది అచ్చుయొక్క ధర్మము. అచ్చులు స్వతంత్రమైనవి. వ్యంజనములు (హల్లులు) అచ్చుతో కలిసినపుడు ఆ అచ్చుయొక్క స్వరమును పొందుతాయి.[23] (ఉదా – సామ.) కొన్నిసార్లు వ్యంజనము (హల్లు)తో కూడిన అచ్చుకు కలిగే స్వరము, తరువాతి వ్యంజనమునకు సంక్రమిస్తుంది. ఉదా – సర్వాన్.

# 1.03 శబ్ద విజ్ఞానమ్

### 1.3.1) **వర్ణములు** లేక **అక్షరములు**

వర్ణములు అనగా అక్షరములు. సర్వకాల సర్వావస్థలలో నాశనము (క్షరము) కానివి కావున వీటికి **అక్షరములు** అని పేరు. నోటితో ఉచ్చరించినపుడు చెవితో వింటూ ఈ అక్షరములను గుర్తిస్తూ ఉంటాము. ఈ విధముగా గుర్తించుటను **అభివ్యంజనము** లేక అభివ్యక్తి అంటారు. అంతేగానీ, ఉచ్చారణ ధ్వని ఆగిపోయినా వర్ణములు నాశనము కావు. (ఆ అభివ్యక్తి మాత్రమే సమాప్తమవుతుంది.)

**వర్ణో నిత్యః** అని శాస్త్ర నిర్ణయము. అందుచేత, నాశనము లేనందు వల్ల "అక్షరము" అను సార్థక నామధేయము కలిగింది. (ఈవిధంగా, అవినాశము, అనన్తమైన శబ్దమును పరబ్రహ్మగా ఉపాసించిన వారు పరమార్థాన్ని పొందుతారనీ, ఈ సాధనే శబ్దబ్రహ్మోపాసన అనబడుతుందనీ శాస్త్ర వచనం.)

### 1.3.2) **లిపి**

చేతితో అక్షరములను వ్రాయుట మరియు కంటితో ఆ అక్షరములను చూచి చదువుటే లిపి. సంస్కృత భాషను రాసేందుకు దేవనాగరీ లిపి సుప్రసిద్ధమైనది.

### 1.3.3) **వర్ణమాలా**

అక్షరముల సమూహమే వర్ణమాల. సంస్కృతభాషలో 48 అక్షరములు సాధారణ ఉపయోగంలో ఉన్నవి. కానీ, వైదిక ఉచ్చారణ విధిలో వీటిని 63 లేక 64 అక్షరాలుగా లెక్కిస్తారని మొట్టమొదట తెలుసుకున్నాం. ఇవి మూడు విధములు.

1) స్వరములు 2) వ్యంజనములు 3) అయోగవాహములు

23. **సవ్యఞ్జనోఽపి।** (తై.ప్రా. 1 - 43)

**1.3.4. స్వరములు లేక అచ్చులు (अचः) -**

స్వయముగా ప్రకాశించుట అనగా స్వతంత్రముగా ఉచ్చరింపబడుట వల్ల వీటికి స్వరములు అని పేరు. వీటి సంఖ్య లౌకిక భాషలో 12. వైదిక వ్యవహారంలో 21. మాహేశ్వర వర్ణ సమామ్నాయ సూత్రములందు మొదటిది. "అ ఇ ఉ ణ్". దీనిలోని ప్రథమాక్షరమైన **అ** నుండి నాల్గవ సూత్రమైన ఏ ఔ చ్ లోని **చ**కారము వరకు ఉన్న పన్నెండు అక్షరములకు (స్వరములకు) "**అచ్**" అని వ్యాకరణ శాస్త్ర సంజ్ఞ. దీని ననుసరించి తెలుగు భాషలో కూడా "స్వరములను" అచ్చులు అని వ్యవహరిస్తారు. (ఇలా మొదటి అక్షరముతో చివరి అక్షరమును కలిపి, అన్ని అక్షరాలకు సంజ్ఞ చేయడమే **ప్రత్యాహారము** – అనబడే వ్యాకరణ ప్రక్రియ.)

1.3.5 **మాత్రాకాలము** – ఒక చిటికె వేయుటకు కావలసిన సమయమును మాత్రాకాలము అంటారు. మరికొంతమంది కనురెప్పపాటు కాలాన్ని కూడ మాత్రాకాలమని పరిగణిస్తారు.

**ఏకమాత్రో భవేత్ హ్రస్వో ద్విమాత్రో దీర్ఘ ఉచ్యతే।**

**త్రిమాత్రస్తు ప్లుతో జ్ఞేయో వ్యఞ్జనం త్వర్ధమాత్రకమ్॥**

సంస్కృత భాషయందు మాత్రా కాలము నాలుగు విధములుగా పేర్కొనబడినది.

| | |
|---|---|
| ఒక మాత్రా కాలము | = **హ్రస్వము** (ఏకమాత్రాకాలము) |
| రెండు మాత్రల కాలము | = **దీర్ఘము** (ద్విమాత్రాకాలము) |
| మూడు మాత్రలకాలము | = **ప్లుతము** (త్రిమాత్రాకాలము) |
| ఒక మాత్రాకాలములో సగము | = అర్ధమాత్రాకాలము (విడిహల్లును ఉచ్చరించడానికి పట్టే కాలము) |

సూచన– అణు మాత్రా కాలము, అధ్యర్ధ మాత్ర ( ఒకటిన్నర మాత్ర), సపాద మాత్ర (ఒకటింపావు మాత్ర) కూడ శిక్షా శాస్త్ర లక్షణ గ్రంథాలలో ఉదాహరించబడినాయి. ముఖ్యంగా అక్షరముల మధ్య విరామం విషయంలో వీటి ప్రసక్తి ఉన్నది.

1.3.6 **హ్రస్వస్వరములు**

ఒక మాత్రాకాలమునందు ఉచ్చరించబడు స్వరములు హ్రస్వస్వరములు. అవి ఐదు. **అ, ఇ, ఉ, ఋ, ఌ**

1.3.7 **దీర్ఘస్వరములు**

రెండు మాత్రల కాలమునందు ఉచ్చరింపబడు స్వరములు దీర్ఘ స్వరములు. అవి ఎనిమిది.

**ఆ, ఈ, ఊ, ౠ, ఏ, ఐ, ఓ, ఔ**

**సూచన** - సంస్కృత భాషలో ఏకార ఓకారములకు హ్రస్వము లేదు. (అనగా ఎ, ఒ అను అక్షరములు లేవు). మరియూ ఌకారమునకు దీర్ఘము లేదు (అనగా ౡ అను అక్షరము లేదు. అయితే మంత్ర శాస్త్రములో ౡకారము, కొన్ని వేదశాఖలలో హ్రస్వ ఎకార, ఒకారముల ప్రస్తావన ఉన్నది. అయినప్పటికీ, సాధారణ దాదాపుగా వైదిక వాఙ్మయంలో, ఈ వర్ణాలు వాడుకలో లేనే లేవు.)

1.3.8 **ప్లుతస్వరము** - మూడు మాత్రల కాలములో ఉచ్చరింపబడు స్వరములు వైదిక వాఙ్మయములో కనపడతాయి. ఐతే వాడుక భాషలో వీటి వినియోగము లేదు. **ఆ$^{3}$,ఈ$^{3}$ ఊ$^{3}$ ౠ$^{3}$ ఏ$^{3}$ ఐ$^{3}$ ఓ$^{3}$ ఔ$^{3}$**

1.4 **వ్యంజనములు** - స్వరముల సహాయముతో వ్యక్తమగుటవల్ల వీటికి వ్యంజనములు అను పేరు. వ్యాకరణములో మాహేశ్వర వర్ణసమామ్నాయ సూత్రములందు ఐదవ సూత్రము "హ, య, వ, ర, ట్" లోని ప్రథమాక్షరమైన **"హ"** నుండి 14వ సూత్రమైన "హల్" అను సూత్రమునందలి **"ల"** కారము వరకు మధ్యనున్న అక్షరములు వ్యంజనములు. ఈ వ్యంజనములకు **"హల్"** అని వ్యాకరణ భాషలో వ్యవహారము. ఈ పరిభాషనే అనుసరించి తెలుగు భాషలో **హల్లులు** అని వ్యవహరిస్తారు.

వ్యంజనములు రెండు విధములు -1) వర్గీయ వ్యంజనములు 2) అవర్గీయ వ్యంజనములు.

1.5 **వ్యంజనభేదములు (మొదటిప్రకారము)**

1.5.1 వర్గీయ వ్యంజనములు లేక స్పర్శలు – **కాదయో మావసానా స్స్పర్శాః**

1.5.2 కవర్గ, చవర్గ, టవర్గ, తవర్గ, పవర్గలలోని 25 వ్యంజనములకు "స్పర్శలు" అని సంజ్ఞ. వీటినే "వర్గీయ వ్యంజనములు" అని కూడా వ్యవహరిస్తారు. నోటిలోని భాగముల యొక్క స్పర్శవలన (అనగా స్పృష్ట ప్రయత్నమువల్ల) ధ్వనించుట వల్ల "క" కారము మొదలుకొని "మ" కారము వరకు ఉన్న వ్యంజనములు స్పర్శలు అని పేర్కొనబడినాయి.

1.5.3 **అవర్గీయ వ్యంజనములు**

కవర్గాది ఐదు వర్గములకు చెందని వ్యంజనములు అవర్గీయ వ్యంజనములు. ఇవి అంతస్థలు, ఊష్మలు అని రెండు విధములు.

1.5.4 **అంతస్థలు (య, ర, ల, వా అన్తస్థాః)**

అంతస్థలు నాలుగు **య,ర,ల,వ**. నోటి మధ్యభాగము మొదలైన భాగముల చివళ్ళనుండి (చివరి భాగముల కలయికవల్ల) జనించుటవల్ల **య,ర,ల,వ** లకు **అంతస్థలు** అని పేరు. లేక వర్గాక్షరముల చివర ఉండటంవల్ల కూడ అన్తస్థ అనే పేరు కలిగినది.

1.5.5 **ఊష్మలు** "ఊష్మ" అనగా శ్వాస. ఈ పేరుగల బాహ్య ప్రయత్నము వలన పుట్టుటవల్ల "శ, ష, స, హ" లకు **ఊష్మ**లని పేరు.

**వ్యంజనభేదము రెండవప్రకారము**

1.6 ప్రయత్నభేదమును అనుసరించి వ్యంజనములు రెండువిధములు.

1.6.1 **కర్కశ వ్యంజనములు**

ప్రతి వర్గమునందలి మొదటి రెండు వ్యంజనములకూ, "శ, ష, స" లకు కర్కశ వ్యంజనములని పేరు.

ఈ వ్యంజనములను ఉచ్చరించుటకు మరియు విసర్గము ఉచ్చరించుటకు శ్వాస, అఘోష, (కంఠ) వివార ప్రయత్నములు ఉండును. కనుక ఆ ప్రయత్నముల యొక్క పేరుతోనే ఈ వర్ణములను వ్యవహరిస్తూ ఉంటారు.

ఉదా - క, ఖ, చ, ఛ, ట, ఠ, త, థ, ప, ఫ, శ, ష, స మరియు విసర్గ

1.6.2 **మృదువ్యంజనములు**

ప్రతి వర్గముయొక్క చివరి మూడు అక్షరములు, య, ర, ల, వ, హ వీటిని **మృదువ్యంజనములు** అంటారు. వీటిని ఉచ్చరించుటలో "ఘోష, సంవార నాద" ప్రయత్నములుండును. ఉదా:- గ, ఘ, ఙ, జ, ఝ, ఞ, డ, ఢ, ణ, ద, ధ, న, బ, భ, మ, య, ర, ల, వ, హ

1.7 **వ్యంజనభేదములు (మూడవ ప్రకారము)**

ఉచ్చారణ ప్రకారముగా వ్యంజనములు అల్పప్రాణములు, మహాప్రాణములు మరియు అనునాసికములు అని మూడు విధములు.

1..7.1 **అల్పప్రాణములు**

ప్రతివర్గమునందలి ఒకటవ, మూడవ, ఐదవ అక్షరములు **అల్పప్రాణములు** అనబడతాయి. **క, గ, ఙ, చ, జ, ఞ, ట, డ, ణ, త, ద, న, ప, బ, మ, య, ర, ల, వ, హ** - వీటిని ఉచ్చరించుటకు తక్కువ గాలి అవసరమవుతుంది.

1.7.2 **మహాప్రాణములు** - ప్రతివర్గము యొక్క రెండవ అక్షరమునకూ, నాల్గవ అక్షరమునకూ మరియూ ఊష్మలకు **మహాప్రాణములు** అని పేరు. **ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ, శ, ష, స, హ** - వీటిని ఉచ్చరించుటకు ఎక్కువ గాలి అవసరము.

1.7.3 **అనునాసికములు**

**1.73 అనునాసికలు** నోరు మరియు ముక్కుతో పలుకు అక్షరములకు **అనునాసికములు** అని పేరు. వీటినే ఉత్తమాక్షరములు లేక వర్గోత్తమములు అని కూడ వ్యవహరిస్తారు. ఉదా - **ఙ, ఞ, ణ, న, మ**

**1.7.4 అయోగవాహములు**

మాహేశ్వర వర్ణ సమామ్నాయ సూత్రములందు పేర్కొనకపోయిని (యోగము లేక లేకపోయినా) స్వరములతో కూడి కార్యనిర్వాహము చేయునందువల్ల, అనుస్వార విసర్గములకు **అయోగవాహములు** అని పేరు.

ఉదా— **అం, అః**

**1.7.5 జిహ్వామూలీయము**

విసర్గ తరువాత క కారముగాని ఖ కారముగానీ వచ్చినప్పుడు విసర్గ **జిహ్వామూలీయము**గా మారును.

ఉదా - **రామః కుత్ర = రామ౾ కుత్ర,**

**రామః ఖాదతి = రామ౾ ఖాదతి**

**1.7.6 ఉపధ్మానీయము**

విసర్గ తరువాత **ప** కార, **ఫ** కారములు వచ్చినప్పుడు, విసర్గ ఉపధ్మానీయముగా మారును. దీని ధ్వని ఉఫ్ మాదిరిగా (ఊదినప్పటి ధ్వనిలా) ఉండును.

ఉదా - **బాలః పతతి - బాల౾ పతతి**

**వృక్షః ఫలతి - వృక్షః ఫలతి**

**1.7.7 స్థిర విసర్గ**

**క్ష** కారము పరముగా ఉంటే, విసర్గకు ఎటువంటి సంధి ఉండదు. దీనిని స్థిర విసర్జనీయ అని కూడ అంటారు. ఉదా - **రామః ~ క్షత్రియః।**

**1.8 ఇతర విషయములు**

1.8.1 అక్షరములను పలుకునప్పుడు **కార** అనుపదమును చేర్చి అకారము క కారము అని వ్యవహరించవలెను. ర అను అక్షరమును రేఫ అని వ్యవహరించుట కద్దు. కొన్ని గ్రంథాలలో, హ్రస్వ, దీర్ఘ కాలములను సూచించేందుకు కార శబ్దమును చేర్చి ప్రయోగిస్తారు. (ఉదా - అకారః, ఆకారః). మూడు కాలాలకు సంబంధించినపుడు, వర్ణ అనే పదమును చేర్చి ప్రయోగిస్తారు. (ఉదా - అ వర్ణము అంటే అకార, ఆకార, ఆ3కారము లు—హ్రస్వ, దీర్ఘ, ప్లుతములు మూడిటికీ సంజ్ఞ.)

**1.8.2 పూర్ణాక్షరములు**

స్వరముతో వ్యంజనము కలిసినప్పుడు పూర్ణాక్షరము అని వ్యవహారము కలదు. సంస్కృత భాషలో వ్యంజనములకు స్వతంత్రమైన (విడిగా) ప్రయోగము లేదు.

ఉదా - **క్ + అ = క**

ఒక్కొక్క వ్యంజనము అర్ధమాత్రాకాలములో ఉచ్చరించబడును. వ్యంజనము స్వరముతో కలిసినప్పుడు, రెండిటి ఉచ్చారణకాలమును కలిపి లెక్కించాలి.

**1.8.3 ద్విత్వాక్షరములు**

ద్వి అనగా రెండు. ఒక వ్యంజనము రెండు సార్లు వరుసగా ప్రయోగించబడినప్పుడు ద్విత్వము అందురు. ఉదా - **దత్త ద, త్ + త్ అ - దత్త**

**ఉచ్చః ఉ చ్ + చ్ అ**

**1.8.4 సంయుక్త అక్షరములు లేక సంయోగము**

సంయుక్తము అనగా కలయిక. రెండు వ్యంజనములు కలసినప్పుడు ఆ రెండింటి కలయికకు సంయుక్త అక్షరము అని పేరు. ఈ రెండు అక్షరములకూ **సంయోగము** అనే సంజ్ఞ కూడ ఉన్నది.

ఉదా - **అగ్ని = అగ్ + న్ + ఇ, చక్ర = చక్ + ర్ + అ**

**1.8.5 లఘు**

కేవల హ్రస్వ అక్షరమును **లఘువు** అంటారు. ఉదా - కమల, పద

**1.8.6 గురు**

దీర్ఘాక్షరములకూ, అనుస్వార, విసర్గ, జిహ్వామూలీయ, ఉపధ్మానీయాలను కలిగిన అక్షరములు మరియు సంయుక్తాక్షరముకంటే పూర్వముండే లఘువుకూ **గురు** అని సంజ్ఞ.

ఉదా - **దాశరథి, కామేశ్వర** (దీర్ఘము), **రామం, స్వరః, తరు**ః ఫలతి, **గౌ**ః ఖాదతి

**దత్త, అగ్ని, విష్ణు** (సంయోగమునకు పూర్వముండే హ్రస్వము)

**1.8.7 వ్యంజన ద్విత్వము**

**సాధారణంగా వాడుక భాషలోనూ, వేదములోనూ - సంయోగములోని (సంయుక్తాక్షరములలో) మొదటి అక్షరానికి ద్విత్వం పలికే సంప్రదాయం ఉన్నది. (అనచి చ। పా.సూ)**

**ఉదా** **అగ్ని** = అగ్ + న్ + ఇ > అగ్ + **గ్** + న్ + ఇ

**చక్ర** = చక్ + ర్ + అ > చక్ + **క్** + ర్ + అ

## 1.8.8 యమములు

అచ్చుకు పరంగా ఉండే సంయుక్తాక్షరములో మొదటి అక్షరమునకు ద్విత్వం కలుగుతుందని చెప్పుకున్నాం. వర్గాక్షరాలలో మొదటి నాలుగు అక్షరాల తరువాత, అనునాసిక అక్షరము వచ్చినపుడు, మొదటి నాలుగు అక్షరాలకు ద్విత్వం కలుగుతుంది. ఉదా - **అగ్ని** = అగ్ + న్ + ఇ > అగ్ + **గ్** + న్ + ఇ

ఇచట గకారముయొక్క స్థానము కంఠమైనప్పటికీ, అనునాసికతో కలయిక వల్ల నాసికా స్థానాన్ని కూడ పొందుతుంది. ఇలా నాసికా స్థానాన్ని అదనంగా పొందే వర్ణమును యమము అంటారు. (యమం అంటే కవల అని కూడ అర్థము. కవలవలె, మొదటి గకారమును పోలి ఉంటుంది కాబట్టి యమము అనే పేరు వచ్చిందని భావించాలి).

ఈ విధంగానే అన్ని వర్గాక్షరాలలోనూ వ్యవస్థ ఉంటుంది.

మిగిలిన మూడు వర్గాక్షరాలకూ, ఉదాహరణలు

**పలిక్నీః** = పలికి + న్ + ఈః > పలిక్ + **క్** + న్ + ఈః

**చఖ్నతుః** = చఖ్ + న్ + అతుః > చఖ్ + **ఖ్** + న్ + అతుః

**నిఘ్నన్తి** = నిఘ్ + న్ + అన్తి > నిఘ్ + **ఘ్** + న్ + అన్తి

## 1.89 హకార—అనునాసిక సన్ధి

**హకారానికి నకార, ణకార, మకారాలు పరమైతే, ఆ సంయుక్తాక్షరాలను వ్యత్యయంగా పలకడం సంప్రదాయం. (హకారాన్నణమపరాన్నాసిక్యమ్।। (ప్రాతిశాఖ్య)**

**దీనిని** జ్యోతిష్పిండమువలె పలకడమంటారు. ఒక కట్టెకు నిప్పు ముట్టించి, మండిస్తున్నప్పుడు, ఏది కట్టో, ఏది నిప్పో ప్రత్యేకంగా తెలియదు. అలాగే, హకారము తరువాత ఉండే అనునాసిక అక్షరాలకు కూడ ఇటువంటి వ్యవస్థ ఉంటుందని శిక్షా శాస్త్రం తెలుపుతోంది. అంటే హకారముకంటే పరంగా ఉండాల్సిన అనునాసికను ముందుగా ఉచ్చరించాలి.

ఉదా - **బ్రహ్మ** = బ్ + ర్ + అ, **హ్ + మ్**+ అ (పలికేటపుడు) బ్ + ర్ + అ, **మ్ + హ్** + అ

**మధ్యాహ్న** = మధ్య + అ, **హ్ + న్**+ అ (పలికేటపుడు) మధ్య + అ, **న్ + హ్** + అ

**అపరాహ్ణ** = అపర + అ, **హ్ + ణ్**+ అ (పలికేటపుడు) అపర + అ, **ణ్ + హ్** + అ

**హకారం పంచమైర్యుక్త మన్తస్థాభిశ్చ సంయుతమ్।**

**ఔరస్యం తం విజానీయాత్ కంఠ్య మాహు రసంయుతమ్।। (పాణినీయ శిక్ష)**

ఈ హకారముయొక్క స్థానమును, వర్ణోచ్చారణను పాణినీయ శిక్ష స్పష్టపరుస్తున్నది. హకారముయొక్క స్థానము, కంఠమే అయినా, అనునాసిక అక్షరములతోనూ, అన్తస్థలతోనూ కలిస్తే హృదయస్థానమునుండి పలకబడుతుంది.

**సూచన - ఎక్కువగా ఉపయోగించే సంయుక్తాక్షరములు**

క్ష, త్ర, జ్ఞ అనే సంయుక్తాక్షరములు భాషలో అధికంగా ప్రయోగించబడటంవల్ల, వీటిని కూడ వర్ణమాలలో కలిపి రాస్తూ ఉంటారు. వీటిలో జ్ఞ అనే అక్షరం జకార ఞకారముల కలయిక. (కానీ లోకంలో జకారం బదులుగా, గకార ఉచ్చారణకు దగ్గరగా సంయుక్తాక్షరాన్ని పలుకుతారు. దీనికి కారణాలు వెతకాలి.)

# 2 స్వరములు

వేదములోనూ సంస్కృతములోనూ అర్థమును తెలిపేందుకు గల ముఖ్యకారణాలలో స్వరములు ప్రధానమైనవి. ఈ స్వరము - వేదమునకు ప్రాణమువంటిది. ఈ స్వరము ప్రధానంగా 3 రకాలుగా పేర్కొన్నారు. 1. **ఉదాత్తము** 2. **అనుదాత్తము** 3. **స్వరితము**

ఇంతేగాక, సామవేదములో 7 స్వరములను తెలిపారు. మరియు ఋగ్వేద, యజుర్వేద, అథర్వణ వేదములలో ప్రచయ స్వరమును కూడ తెలిపారు. అవన్నీ ఈ మూడిటిలో అన్తర్భాగములని భావించవచ్చు.

**స్వరముల ఉత్పత్తి**

ధ్వనిపేటికలోనూ (హృదయము, తాలు, ఉరము, కణ్ఠము, శిరస్సు) మొదలైన వర్ణమును ఉత్పత్తి చేసే స్థానాలలో పై భాగములో ఉచ్చరించబడేది **ఉదాత్తము.** క్రింది భాగాలలో ఉచ్చరించబడేది **అనుదాత్తము.** ఈ

రెండిటి కలయిక **స్వరితము**. స్వరితమునుందు మొదటి సగ భాగము ఉదాత్తము. రెండవ సగం అనుదాత్తము అని స్వరములలోని విధములను మహాభాష్యములో, శిక్షా గ్రంథాలలో రకరకాలుగా పేర్కొన్నారని చెప్పుకున్నాం. ఈ విశేషాలను కొంతవరకు తెలుసుకుందాం.

**2.1 ఉదాత్తము**

ఉదాత్తమునకు ఉచ్చ స్వరమనే పేరుకూడ ఉన్నది. ఉదాత్తములో రెండు విధములున్నాయి.

**2.1.1 ఉదాత్తము.** ఉదా - 1) **అగ్నిః 2) సః**

**2.1.2 ఉదాత్తతరము.** (దీనినే ఉచ్చ స్వరము, ఉచ్చైస్తరాం అని కూడ అంటారు). ఉదా - వషట్కారము. యజ్ఞంలో మంత్రమంతా చెప్పి, చివరికి కొద్దిగా గట్టిగా **వౌషట్** అని ఉచ్చరించాలి. ఇదే ఉదాత్తతరము.

**2.2 అనుదాత్తము**

అనుదాత్తమును నీచ, ధృత, నిహత అనే పేర్లతో కూడ పిలుస్తారు. అనుదాత్తములో కూడ నాలుగు విధములున్నాయి. అనుదాత్తము, అనుదాత్తతరము, విక్రమము మరియు ప్రచయము.

**2.2.1** సహజంగా ప్రారంభంలో ఉన్న అనుదాత్తము **శుద్ధమైన అనుదాత్తము**. ఉదా - 1) **అ**గ్ని 2) **పాకయజ్ఞం**

**2.2.2** ఉదాత్తము లేక స్వరితమునకు పరముగా ఉన్న అనుదాత్తమును **సన్నతర** లేక **అనుదాత్తతర** అంటారు.

**2.2.3** స్వరితమునకు పూర్వముండే అనుదాత్తము **విక్రమ** సంజ్ఞను కలిగి ఉంటుంది. ఉదా - 1. వీర్యమ్

2.2.4 **ప్రచయమంటే** స్వర సంధివశాన ఉదాత్తమువలె వినిపించే అనుదాత్త స్వరము. స్వరితము తరువాత ఉదాత్తముగా వినబడే స్వరమే ప్రచయము. దీని అసలు రూపం అనుదాత్తం. పదము విడగొడితే, అనుదాత్తముగా తన రూపానికి వచ్చేస్తుంది.

(కొన్ని సందర్భాలలో వర్ణాలు మాత్రమే కాదు. పదమంతా, లేక వాక్యమంతా ప్రచయ స్వరముతో ఉంటాయి.

ఉదా - 1. పురోహి**తం 2.** కామయే **దేవ**

## 2.3 స్వరితము

స్వరితమునకు స్వరము మరియు స్వారము అనే పేర్లు కూడ ఉన్నాయి. సాధారణంగా స్వరసంధివల్ల అనుదాత్తమే స్వరితముగా మారుతుంది. (సందర్భాన్ని బట్టి గ్రహించాలి).

వర్ణ ధర్మాన్ని బట్టి ఏకమాత్ర, అధ్యర్ధ మాత్ర, దిమాత్ర, కంపములుగా ఉచ్చరింపబడుతుంది.

అ) ఏకమాత్రా స్వరితం. లఘువుకు వచ్చే స్వరితము. ఉదా - **బ్రహ్మ**ణా, కార్**షి**రసి, స **ఇ**ధానః

ఆ) **అధ్యర్ధ మాత్ర స్వరితం** - ఋగ్వేద లక్షణమును బట్టి లఘువర్ణమునకూ మరియు వాక్యావసానంలో ఉన్న (లఘువుతో కూడిన) విసర్గ - వీటికి వచ్చే స్వరితము ఒకటిన్నర మాత్రాకాలముగా ఉచ్చరింపబడును. ఉదా - పురో**హి**తమ్, అవో **వ**సిష్ట సుక్రతుః

ఇ) ద్విమాత్రా స్వరితము లేక దీర్ఘ స్వరితము - గురువైన అక్షరమునకు వచ్చే స్వరితము.

ఉదా - న**మో** జ్యేష్ఠాయ చ, స**ర్వాః**, **తే**ఽబ్రువన్న్

ఈ) కంపము. ఈ కంపములో కూడ అనేక రకాలైన భేదాలున్నాయి. ముఖ్యమైనది రంగ కంపము.

రెండు స్వరితములకు సంధి జరిగితే, వచ్చే స్వర స్వరూపమే **కంపము** అనబడుతుంది. ఈ కంపములోనూ, దీర్ఘ స్వరితములోనూ, స్వరితములోని ఉదాత్త, అనుదాత్త అంశలు స్పష్టంగా తెలుస్తాయి.

ఉదా - **సో (ఓ)** ర్కోఽభవత్। కవినేపి**తో (ఓ)** 3 భి ద్రోణాని।

ఋగ్వేద లక్షణమును బట్టి, స్వరితమునకు ఉదాత్తము పరముగా ఉన్న కంపము ఆదేశమవుతుంది. ఇంకా, సంధులలోని విశేషాలను బట్టి స్వరితము ఏడు రకాలుగా ఉన్నది.

2.3.1. **జాత్య** స్వరితము ఉదా - వీర్యమ్, **క్వ**

(ఏకపదమునందు అనుదాత్తమును పూర్వం గలిగిన స్వరితము లేక దేనినీ పూర్వమునందు లేనిది)

2.3.2. **అభినిహత** స్వరితము ఉదా - **సో**ఽభవత్।

(పూర్వరూప సంధివల్ల, లోపించిన అకారమునుగల స్వరితము)

2.3.3 **క్షైప్ర** స్వరితము ఉదా - **అభ్యస్థాత్**

(యణాదేశ సంధివల్ల, ఆదేశమైన స్వరితము)

2.3.4 **తైరోవ్యఞ్జన** స్వరితము ఉదా - ఊతయే, **నమః**

(పద ప్రక్రియ వల్ల గలిగిన సంధివల్ల, ఆదేశమైన స్వరితము. ఈ స్వరితము సర్వ సామాన్యమైనది.)

2.3.5. **తిరోవిరామ** స్వరితము ఉదా - విష్కభితే అజరే

(విరామమును తరువాత కలిగిన స్వరితము)

2.3.6. **ప్రశ్లిష్ట** స్వరితము ఉదా - **హీన్ద్ర** గిర్వణః

(సవర్ణ దీర్ఘసంధివల్ల దీర్ఘముతో కూడిన స్వరితము)

2.3.7 **పాదవృత్త** స్వరితము ఉదా - క **ఈం** వేద

(వివృత్తి అంటే విరామము. ఆ విరామంతో కూడిన స్వరితము)

2.4 ఇవి గాక **ఏక శ్రుతి** అనే విధానము యజ్ఞకర్మలలో ప్రసిద్ధము. **ఉదాత్త, అనుదాత్త, స్వరిత** భేదాలను వదిలిపెట్టి, ఒకే శ్రుతిలో ఋగ్వేద, యజుర్వేద, సామవేద శాఖలను అధ్యయనం చేసిన పండితులు యజ్ఞకర్మలలో ఉచ్చరించే స్థాయిని ఏకశ్రుతి అంటారు. ఇది ఉదాత్తస్థాయిలో ఉంటుంది.

2.5 **ఇక సామ గానంలో** స్వరాలు అనేక రకాలుగా ఉన్నాయి. క్రుష్ట, ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, మన్ద్ర, అతిస్వార్య అనే స్వర సంజ్ఞలు గానంలో ప్రసిద్ధమైనవి. మరియు షడ్జ, ఋషభ, గాంధార, మధ్యమ, పఞ్చమ, ధైవత, నిషాద అనే స్వరాలు కూడ ప్రసిద్ధమైనవే. ఇవన్నీ, ఉదాత్త, అనుదాత్త, స్వరితాలలోని అంతర్భాగాలని శాస్త్రకారులు వ్యాఖ్యానించారు.

కేవలం స్వరముల పరిచయంకోసమే ఈ ప్రకరణం ప్రారంభించినందువల్ల, సమగ్రమైన వివరాలకు ఆయా ప్రాతిశాఖ్య, శిక్షా గ్రంథాలను అధ్యేతలు పఠించగలరు.

**2.6 వివృత్తి - విరామము**

స్వర సంధులలో భాగంగా, ఎక్కడెక్కడైతే ప్రకృతి భావము విధించబడుతున్నదో, అక్కడ సంధి లేదని తెలిపేందుకు ఒక మాత్ర, ఒకటింపావు మాత్ర, ఒకటిన్నర మాత్ర, ఒకటి ముప్పావు మాత్ర, రెండుమాత్రల కాలాన్ని పదాల మధ్యన వదిలి పెట్టాలి. అలాగే, వాక్యాల మధ్య, ఋక్కుల మధ్య, అనువాకాలు లేక

సూక్తాల మధ్య, అష్టకం లేక కాండల మధ్య మరియు గ్రంథ పఠనం సమాప్తమైనపుడు మాత్రా కాలాలను విరామంగా సూచించారు. వీటిని తప్పని సరిగా పాటించాలి.

ఆయా శాఖలలో చెప్పిన నియమాలను అనుసరించి, వివృత్తి లేక విరామమును పాటించాలి.

**3 వర్ణోచ్చారణ విధి**

3.1 **వ్యాఘ్రీ యథా హరేత్ పుత్రాన్ దంష్ట్రాభ్యాం న చ పీడయేత్।**

**భీతా పతన భేదాభ్యాం తద్వద్వర్ణాన్ ప్రయోజయేత్॥**

అక్షరాలను పలికేటప్పుడు అతిగా నొక్క కూడదు. అలాగే మరీ తేలికగా పలకకూడదు. దీనికి చక్కటి ఉదాహరణ చూపుతున్నారు. ఆడ పులి, తన పిల్లలను తీసుకుని వెళ్ళేటప్పుడు ఎలా జాగ్రత్తగా పట్టుకుంటుందో, అలా వర్ణాలను పలకాలి. గట్టిగా పట్టుకుంటే, చర్మం చిట్లిపోయి పిల్లలు బాధపడతాయి. వదులుగా పట్టుకుంటే కింద పడిపోతాయి. ఇదే విధంగా, ఉచ్చారణ చేసేవాడు అతివ్యక్తంగానూ (పగలదీసి) చెప్పకూడదు, అవ్యక్తంగానూ (అస్పష్టంగా) చెప్పకూడదు. సమంగా చెప్పవలసినదని సూచిస్తున్నారు.

**3.2 పాఠకులలో ఉండకూడని దోషాలు**

**గీతీ శీఘ్రీ శిరఃకమ్పీ తథా లిఖిత పాఠకః।**

**అనర్థజ్ఞోఽ ల్పకణ్ఠశ్చ షడేతే పాఠకాధమాః॥**

పాడుతున్నట్లుగానూ, విపరీతమైన వేగంగానూ, స్వరంతో పాటుగా తల ఊపుతూ, పుస్తకం చూసి చదువుతూ, ఎందుకు చదువుతున్నామో తెలియకుండా లేక చదివే వాక్యముయొక్క అర్థము తెలియకుండా పఠించకూడదు. ఈ ఆరు పాఠకులలోని దోషాలు.

**మన్త్రో హీన స్స్వరతో వర్ణతో వా మిథ్యా ప్రయుక్తో న త మర్థ మాహ।**

**స వాగ్వజ్రో యజమానం హినస్తి యథేన్ద్రశత్రు స్స్వరతోఽపరాధాత్॥**

**అనక్షర మనాయుష్యం విస్వరం వ్యాధిపీడితమ్।**

**అక్షతా శ్శస్త్రరూపేణ వజ్రం పతతి మస్తకే॥**

మంత్రము సరైన స్వరముతో చెప్పనట్లైతే, స్పష్టమైన ఉచ్చారణతో లేకపోతే, లేక అటూ ఇటూ అస్పష్టంగా ఉచ్చరిస్తే, చెప్పవలసిన అభిప్రాయమును వ్యక్తపరచదు. మరియు అనర్థానికి దారి తీస్తుంది. ఒకానొకప్పుడు పూర్వ కాలంలో త్వష్ట అనే ప్రజాపతి, ఇంద్రుడిని వధించాలనే అభిప్రాయంతో యజ్ఞం

చేసినపుడు, ఇంద్రుడిని వధించే పుత్రుడు అని చెప్పడానికి, ఇంద్రుడు వధించే పుత్రుడు అని పలికాడు. ఆ విధంగా వృత్రుడు ఇంద్రుడి చేత హతమయ్యాడు. అందువల్ల, స్వరము, అక్షరము స్పష్టంగా, శుద్ధంగా ఉండాలి.

అక్షరము లోపిస్తే ఆయుష్షు నశిస్తుంది. స్వరము లోపిస్తే వ్యాధి కలగవచ్చు. ఈ దోషాలు నెత్తిన పిడుగు పడినట్లుగా అనర్థాలుగా దాపురిస్తాయి.

**మాధుర్య మక్షరవ్యక్తిః పదచ్ఛేదస్తు సుస్వరః।**

**ధైర్యం లయ సమర్థశ్చ షడేతే పాఠకే గుణాః॥**

ఇక, ఉత్తమ పాఠకుడి లక్షణాలు తెలుసుకుందాం. మధురంగా, శ్రావ్యంగా చెప్పడం, అక్షరములు స్ఫుటంగా స్పష్టంగా పలకడం, పదములను సంధి ప్రకారము అర్థవంతంగా విడగొట్టడం, స్వరములను ఆయా స్థానాలలో పలకడం, ధైర్యముగా (పిరికిదనం లేకుండా) ఉచ్చరించడం, అతి వేగం లేకుండా, మరీ సాగదీయకుండా చక్కటి గతితో ఆయా కాలాలను అనుసరించి ఉచ్చరించడం పాఠకుడి 6 మంచి గుణములు.

ఈ విధంగా స్వరలక్షణ సమేతంగా వర్ణములను ధ్యాసతో ఉచ్చరిస్తూ, అర్థమును మనసున భావిస్తూ పఠించేవారు, పరిశుద్ధులై, బ్రహ్మలోకాన్ని పొందుతారు.

**హస్తేన వేదం యోఽధీతే స్వర వర్ణార్థ సంయుతమ్।**

**ఋుగ్యజు స్సామభిః పూతో బ్రహ్మలోకే మహీయతే॥**

============

## పదములు

వర్ణములను అర్థవంతమైన రీతిలో కలిపినప్పుడు పదములు అనబడతాయి. (వర్ణముల సమూహమే పదము. పదములు రెండు విధములు. సుబంతములు, తిఙన్తములు. సుబంతములను శబ్దములనీ, తిఙన్తములను ధాతువులనీ వ్యవహరిస్తారు. వేద మంత్రాలను, నిత్య పూజా పద్ధతులనూ, స్మార్త ప్రయోగ భాగములను అధ్యయనం చేసే వారు సంస్కృతభాషలోని ఈ నమూనాలను చదవడం చాల అవసరం.

వీటిని చదవి కణ్ఠస్థం చేయడం వల్ల, అనేకరకాలైన శబ్దాల బాణీలు అర్థమవుతాయి. అలాగే క్రియాపదాల పోకడపై అవగాహన కలుగుతుంది. అలాగే ఇదే బాణీల ఇతర శబ్దాలను ఊహించవచ్చు.

## సంస్కృతాంధ్ర విభక్తి ప్రత్యయములు

సంస్కృత భాషనుండి అనేక భారతీయ భాషలు, ప్రపంచ భాషలు ఆవిర్భవించాయి. సంస్కృత భాషలోని కొన్ని ప్రత్యేకతలు.

1. విభక్తి ప్రత్యయాలు ప్రకృతితో కలిసి పోవుట. అనేక భాషలలో ప్రకృతి ప్రత్యయములకు సంధి ఉండదు.
2. ద్వివచనము. (మిగిలిన భాషలలో ఏక వచన, బహువచనాల మాత్రముంటాయి).
3. సామాన్య శబ్దాలన్నీ, ఒకే నమూనాలో ఉంటాయి. విశేషశబ్దాలకు ప్రత్యేక వ్యాకరణ సూత్రాలవల్ల వివిధ రూపాలు కలగుతాయి.
4. క్రియాపదాలకు లింగము లేదు. ఆంగ్లభాషలో కూడ ఇటువంటి సౌకర్యమున్నది.
5. భాషంతా ధాతువులను బట్టి దాదాపుగా ప్రవర్తిస్తుంది. ధాతువులు, సూత్రములు, గణపాఠములు, ఫిట్ సూత్రములు, ఉణాది ప్రత్యయములు, నామలింగానుశాసనమ్ - ముఖ్యమైన వ్యాకరణ మూలగ్రంథములు.
6. పదములను అర్థవంతంగా కలపడమనే సమాస ప్రక్రియ, అన్ని పదములను ధాతువులుగా చేసే నామధాతు ప్రక్రియ, అవ్యయములు, ఉపసర్గలు, సంస్కృతముద్వారా అన్ని రంగాలలోనూ, అన్ని రకాల పదాలను వ్యుత్పత్తి చేయడానికి ఉపకరిస్తాయి.

**ఈ క్రింద పట్టీలో, తెలుగుభాషలో ఉన్న ప్రత్యయాలను, సంస్కృతప్రత్యయాలతో పాటు పోలుస్తున్నారు.**

| సంస్కృత ప్రత్యయాః | | | ఆంధ్ర ప్రత్యయాః | విభక్తి |
|---|---|---|---|---|
| **ఏక** | **ద్వి** | **బహు** | | |
| సు | ఔ | జస్ | డు,ము,వు,లు | **ప్రథమా** |
| అమ్ | ఔట్ | శస్ | ని,ను,ల,కూర్చి,గురించి | **ద్వితీయా** |
| టా | భ్యాం | భిస్ | చేత, చే, తోడ, తో | **తృతీయా** |
| ఙే | భ్యాం | భ్యస్ | కొరకు, కై | **చతుర్థీ** |
| ఙసి | భ్యాం | భ్యస్ | వలన, కంటె, బట్టి, నుండి | **పంచమీ** |
| ఙస్ | ఓస్ | ఆమ్ | కి, కు, యొక్క, లో, లోపల | **షష్ఠీ** |
| ఙి | ఓస్ | సుప్ | అందు, న | **సప్తమీ** |

## 1 అజంత పుంలింగ సాధారణ శబ్దాః

### 1-1 అకారాంతః పుంలింగో రామ శబ్దః (రాముడు)

| ఏ.వ. | ద్వి.వ. | బ.వ. | విభక్తిః |
|---|---|---|---|
| రామః | రామౌ | రామాః | ప్రథమా |
| హే రామ | హే రామౌ | హేరామాః | సంబోధనప్రథమా |
| రామం | రామౌ | రామాన్ | ద్వితీయా |
| రామేణ | రామాభ్యాం | రామైః | తృతీయా |
| రామాయ | రామాభ్యాం | రామేభ్యః | చతుర్థీ |
| రామాత్ | రామాభ్యాం | రామేభ్యః | పంచమీ |
| రామస్య | రామయోః | రామాణామ్ | షష్ఠీ |
| రామే | రామయోః | రామేషు | సప్తమీ |

ఏవం కృష్ణః, గోవిందః, ముకుందః, శివః ఇత్యాదయః ।।

### 1-2 ఇకారాంతః పుంలింగో హరి శబ్దః (విష్ణువు)

| | | | |
|---|---|---|---|
| హరిః | హరీ | హరయః | ప్రథమా విభక్తిః |
| హే హరే | హే హరీ | హే హరయః | సంబోధనప్రథమా |
| హరిమ్ | హరీ | హరీన్ | ద్వితీయా |
| హరిణా | హరిభ్యాం | హరిభిః | తృతీయా |
| హరయే | హరిభ్యాం | హరిభ్యః | చతుర్థీ విభక్తిః |
| హరేః | హరిభ్యాం | హరిభ్యః | పంచమీ విభక్తిః |
| హరేః | హర్యోః | హరీణామ్ | షష్ఠీ విభక్తిః |
| హరౌ | హర్యోః | హరిషు | సప్తమీ విభక్తిః |

ఏవం కవిః, అగ్నిః, రవిః, దాశరథిః, ఇత్యాదయః।

### 1-3 ఉకారాంతః పుంలింగ శ్శంభుశబ్దః (శివుడు)

| | | | |
|---|---|---|---|
| శంభుః | శంభూ | శంభవః | ప్రథమా |
| హే శంభో | హే శంభూ | హేశంభవః | సంబోధన ప్రథమా |
| శంభుమ్ | శంభూ | శంభూన్ | ద్వితీయా |
| శంభునా | శంభుభ్యాం | శంభుభిః | తృతీయా |
| శంభవే | శంభుభ్యాం | శంభుభ్యః | చతుర్థీ |
| శంభోః | శంభుభ్యాం | శంభుభ్యః | పంచమీ |
| శంభోః | శంభ్వోః | శంభూనామ్ | షష్ఠీ |
| శంభౌ | శంభ్వోః | శంభుషు | సప్తమీ |

ఏవం విష్ణుః, భానుః, విధుః, ఇత్యాదయః

### 1-4 ఋకారాంతః పుంలింగో ధాతృ శబ్దః (బ్రహ్మ)

| | | | |
|---|---|---|---|
| ధాతా | ధాతారౌ | ధాతారః | ప్రథమా |
| హే ధాతః | హే ధాతారౌ | హే ధాతారః | సంబోధన ప్రథమా |
| ధాతారమ్ | ధాతారౌ | ధాతౄన్ | ద్వితీయా |
| ధాత్రా | ధాతృభ్యాం | ధాతృభిః | తృతీయా |
| ధాత్రే | ధాతృభ్యాం | ధాతృభ్యః | చతుర్థీ |
| ధాతుః | ధాతృభ్యాం | ధాతృభ్యః | పంచమీ |
| ధాతుః | ధాత్రోః | ధాతౄణాం | షష్ఠీ |
| ధాతరి | ధాత్రోః | ధాతృషు | సప్తమీ |

ఏవం శంస్తా, కర్తా ఇత్యాదయః।

### 1-5 ఋకారాంతః పుంలింగః పితృ శబ్దః (తండ్రి)

| | | | |
|---|---|---|---|
| పితా | పితరౌ | పితరః | ప్రథమా |
| హే పితః | హే పితరౌ | హే పితరః | సంబోధన ప్రథమా |
| పితరమ్ | పితరౌ | పితౄన్ | ద్వితీయా |

శేషం ధాతృ శబ్దవత్। ఏవం జామాతా, భ్రాతా ఇత్యాదయః।

### 1-6 ఓకారాంతః పుంలింగో గోశబ్దః (ఎద్దు)

| | | | |
|---|---|---|---|
| గౌః | గావౌ | గావః | ప్రథమా |
| హే గౌః | హే గావౌ | హే గావః | సంబోధనప్రథమా |
| గామ్ | గావౌ | గాః | ద్వితీయా |
| గవా | గోభ్యాం | గోభిః | తృతీయా |
| గవే | గోభ్యాం | గోభ్యః | చతుర్థీ |
| గోః | గోభ్యాం | గోభ్యః | పంచమీ |
| గోః | గవోః | గవామ్ | షష్ఠీ |
| గవి | గవోః | గోషు | సప్తమీ |

ఏవం సుద్యోః, స్మృత్యోః ఇత్యాదయః।

ఇత్యజంతపుంలింగ సాధారణశబ్దాః।

## 2. అథ అజంత స్త్రీలింగ సాధారణ శబ్దాః

### 2-1 ఆకారాంత స్త్రీలింగో రమా శబ్దః (లక్ష్మి)

| | | | |
|---|---|---|---|
| రమా | రమే | రమాః | ప్రథమా |
| హే రమే | హే రమే | హే రమాః | సంబోధనప్రథమా |
| రమామ్ | రమే | రమాః | ద్వితీయా |
| రమయా | రమాభ్యాం | రమాభిః | తృతీయా |
| రమాయై | రమాభ్యాం | రమాభ్యః | చతుర్థీ |
| రమాయాః | రమాభ్యాం | రమాభ్యః | పంచమీ |
| రమాయాః | రమయోః | రమాణాం | షష్ఠీ |
| రమాయామ్ | రమయోః | రమాసు | సప్తమీ |

ఏవం సీతా, భామా, పద్మా ఇత్యాదయః।

### 1-8 ఇకారాంతః స్త్రీలింగో మతి శబ్దః (బుద్ధి)

| | | | |
|---|---|---|---|
| మతిః | మతీ | మతయః | ప్రథమా |
| హే మతే | హే మతీ | హే మతయః | సంబోధనప్రథమా |
| మతిమ్ | మతీ | మతీః | ద్వితీయా |
| మత్యా | మతిభ్యాం | మతిభిః | తృతీయా |
| మత్యై, మతయే | మతిభ్యాం | మతిభ్యః | చతుర్థీ |
| మత్యాః, మతేః | మతిభ్యాం | మతిభ్యః | పంచమీ |
| మత్యాః, మతేః | మత్యోః | మతీనామ్ | షష్ఠీ |
| మత్యామ్, మతౌ | మత్యోః | మతిషు | సప్తమీ |

ఏవం రుచిః, ఘృణిః ఇత్యాదయః।

### 1-9 ఈకారాంతః స్త్రీలింగో గౌరీ శబ్ద (పార్వతి)

| | | | |
|---|---|---|---|
| గౌరీ | గౌర్యౌ | గౌర్యః | ప్రథమా |
| హే గౌరి | హే గౌర్యౌ | హే గౌర్యః | సంబోధన ప్రథమా |
| గౌరీమ్ | గౌర్యౌ | గౌరీః | ద్వితీయ |
| గౌర్యా | గౌరీభ్యాం | గౌరీభిః | తృతీయ |
| గౌర్యై | గౌరీభ్యాం | గౌరీభ్యః | చతుర్థీ |
| గౌర్యాః | గౌరీభ్యాం | గౌరీభ్యః | పంచమీ |
| గౌర్యాః | గౌర్యోః | గౌరీణాం | షష్ఠీ |
| గౌర్యామ్ | గౌర్యోః | గౌరీషు | సప్తమీ |

ఏవం వాణీ, నదీ ఇత్యాదయః।

### 1-10 ఉకారాంతః స్త్రీలింగో ధేను శబ్దః (ఆవు)

| | | | |
|---|---|---|---|
| ధేనుః | ధేనూ | ధేనవః | ప్రథమా |
సూర్యుడు 2. చంద్రుడు 3. అంగారకుడు 4. బుధుడు 5. బృహస్పతి 6. శుక్రుడు 7 శని - ఈ ఏడు గ్రహములను మనం ఆకాశంలో చూడవచ్చు. (కొన్ని కంటికి కనబడతాయి. మరికొన్ని వేధశాలలో (ప్లానెటోరియంలో) దూరేక్షికద్వారా కనబడతాయి.) నవగ్రహాలలో చివరి రెండు ఛాయా గ్రహాలు. 8. రాహు 9. కేతు. గ్రహముల నీడను బట్టి, వీటి స్థానమును ఊహించి నిర్ణయిస్తారు. ఈ నీడలో సూర్య చంద్ర గ్రహములు ఉండటాన్నే గ్రహణము అంటారు. భూమిపై నివసించే వారిపైనా, భూమండలముపైనా, ఇతర గ్రహ గోళముల ప్రభావం మెండుగా ఉందనే విషయాన్ని మన సంప్రదాయం స్పష్టీకరిస్తూ, ఆ గ్రహ నక్షత్ర మండల అధిదేవతలను ఆరాధించాలని , తద్వారా శుభాన్ని పొందమని సూచిస్తున్నది. (ఆధునిక ఖగోళ శాస్త్రజ్ఞులు యురేనస్, నెప్ట్యూన్, ప్లూటో మొదలైన అనేక గ్రహనక్షత్రాలను ప్రస్తావించారు. ఇంద్ర, వరుణ, యమ - అనే పేర్లతో భారతీయులలో కొందరు ఈ గ్రహగోళాల గతులను పరిశీలిస్తూ, ఫలితాంశాలను విశ్లేషిస్తున్నారు.)

## 7.2 గ్రహ గతులు

**రాశి**

విశ్వమంతా గోళాకారంలో ఉన్నపుడు 360 డిగ్రీలకంటే మించిన కోణం ఉండే సావకాశం లేదని గుర్తించిన పౌర్వాత్య పాశ్చాత్య ఖగోళ శాస్త్రజ్ఞులు, దీనిని 12 విభాగాలు చేశారు. ఒక్కో విభాగానికి 30 డిగ్రీలు (కోణం) కలిగినపుడు, దీనిని ఒక రాశి అన్నారు. ఆ రాశుల పేర్లు దాదాపుగా మనకూ, పాశ్చాత్యులకూ సమానంగానే ఉన్నాయి. **1.** మేషం 2.వృషభం 3. మిథునం 4.కర్కాటకం 5.సింహం 6. కన్య 7.తుల 8. వృశ్చికం 9.ధనుస్సు 10. మకరం 11. కుంభం 12. మీనం.

1. మనం ఉన్న స్థలంనుండి (భూగోళంనుండి) గ్రహాలను పరిశీలిస్తే ఏ కోణంలో కనబడుతుందో, దానిని బట్టి, (ఆ కోణంలో) ఆ రాశిలో ఫలానా గ్రహం సంచరిస్తోందని గుర్తిస్తూ, గ్రహగతులను గణిస్తున్నారు. వీటిని బట్టే నెలలు ఏర్పడుతున్నాయి.
2. ఇలా సూర్యుడు 360 డిగ్రీలు (కోణాలు) (అంటే 12 రాశులలో) సంచరించగా ఒక సంవత్సరం పూర్తి అవుతుంది. సూర్యగతిని బట్టి, చంద్రగతినికూడ సమన్వయ పరుస్తూ కాలాన్ని గుణిస్తారు.
3. సంచరించేటపుడు, ఒక రాశిని దాటడానికి గ్రహాలకు పట్టే కాలం - **సూర్యుడు** (30 రోజులు), **చంద్రుడు** (రెండున్నర రోజులు), **కుజుడు** 11 న్నర రోజులు, **బుధుడు** (ఒక నెల), **గురువు** (ఒక సంవత్సరం), **శుక్రుడు** (ఒక నెల), **శని** (రెండున్నర సంవత్సరాలు), **రాహు కేతువులు** (ఒకటిన్నర సంవత్సరాలు). ఒక రాశినుండి, పై రాశిలోకి మారే కాలాన్ని సంక్రమణం అంటారు.
4. గ్రహ సంచారాల వల్ల మారే స్థితులను బట్టి, మనుష్య జీవనంలో కలిగే ఫలితాలను ప్రభావితం చేసేందుకు ఆ నాటి, ఆ నెల, సంవత్సరపు స్థితిలో మేలు, కీడు చేయగలిగిన గ్రహాలనూ, కాలాలనూ గుర్తించారు. గ్రహము మనకు కనబడితే ఉదయించినదనీ, కనబడకపోతే అస్తమించినదనీ అంటారు.
5. మనిషికి పూర్ణాయుర్దాయం 120 సంవత్సరాలు. దీనిలో సగభాగం 60. కాబట్టి అరవై ఏళ్ళు నిండాయంటే, ఆ వ్యక్తి జీవితంలో ముఖ్యమైన భాగం పూర్తి అయినట్లు లెక్క. (ఈ తరువాత ఆధ్యాత్మిక జీవితమే తరువాయి అని గుర్తు. దీనికోసమే షష్టి పూర్తి ఉత్సవం చేసి, పిల్లలకు బాధ్యతలు ఒప్పగించి, వాసనప్రస్థులవుతారు)
6. కాబట్టి, పుట్టినప్పటినుండి 60 సంవత్సరాలను లెక్కించేందుకై, ప్రతిసంవత్సరాన్ని ఒక నామంతో

వ్యవహారం చేయడం భారతీయుల విశేషత.

7. అబ్దం అనగా సంవత్సరమే. సంవత్సర గణనంలో మరో ముఖ్యమైన కొలబద్ద యుగాలు. ఒక ముఖ్యమైన ఘటన, లేదా పుణ్యపురుషుడి జన్మను బట్టి, ఆయా శకాలను గణిస్తారు. ప్రస్తుతం కలియుగ ప్రారంభాన్ని బట్టి కలియుగాబ్దాలు, శాలివాహన చక్రవర్తి కాలాన్ని బట్టి శాలివాహన శకం, శంకరాచార్య శకం ఇలా రకరకాలుగా గణనం లోక వ్యవహారంలో ఉన్నది. (పాశ్చాత్యులు క్రీస్తుజీవిత కాలం ప్రాతిపదికగా, సంవత్సరాలు గణిస్తున్నారు.

**7.3 షష్టి సంవత్సరాః (60 సంవత్సరములు)**

**శ్లో॥ ప్రభవో విభవ శ్శుక్లః ప్రమోదూతః ప్రజాపతిః। ఆంగిర శ్శ్రీముఖో భావో యువో ధాతుస్తథేశ్వరః ॥1॥**

**బహుధాన్యః ప్రమాథీ చ విక్రమో విషు వత్సరః। చిత్రభాను స్స్వభానుశ్చ తారణః పార్థివో ऽవ్యయః ॥2॥**

**సర్వజి త్సర్వధారీ చ విరోధీ వికృతిః ఖరః। నందనో విజయశ్చైవ జయో మన్మథ దుర్ముఖౌ। ॥3॥**

**హేవిలంబో విలంబశ్చ వికారీ శార్వరీ ప్లవః। శుభకృత్ శోభకృత్ క్రోధీ విశ్వావసు పరాభవౌ ॥4॥**

**ప్లవంగః కీలక స్సౌమ్య స్సాధారణ విరోధికృత్। పరీధావీ ప్రమాదీ చ ఆనందో రాక్షసో నలః ॥5॥**

**పింగళః కాలయుక్తిశ్చ సిద్ధార్థీ రౌద్ర దుర్మతీ। దుందుభీ రుధిరోద్గారీ రక్తాక్షీ క్రోధనో ऽక్షయః ॥6॥**

| సంఖ్య | సంవత్సరము | ఆంగ్ల వత్సరం | సంఖ్య | సంవత్సరము | ఆంగ్ల వత్సరం | సంఖ్య | సంవత్సరము | ఆంగ్ల వత్సరం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ప్రభవ | 1987--1988 | 11 | ఈశ్వర | 1997--1998 | 21 | సర్వజిత్ | 2007--2008 |
| 2 | విభవ | 1988--1989 | 12 | బహుధాన్య | 1998--1999 | 22 | సర్వధారి | 2008--2009 |
| 3 | శుక్ల | 1989--1990 | 13 | ప్రమాథి | 1999--2000 | 23 | విరోధి | 2009--2010 |
| 4 | ప్రమోదూత | 1990--1991 | 14 | విక్రమ | 2000--2001 | 24 | వికృతి | 2010--2011 |
| 5 | ప్రజాపతి | 1991--1992 | 15 | విషు | 2001--2002 | 25 | ఖర | 2011--2012 |
| 6 | ఆంగిరస | 1992--1993 | 16 | చిత్రభాను | 2002--2003 | 26 | నందన | 2012--2013 |
| 7 | శ్రీముఖ | 1993--1994 | 17 | స్వభాను | 2003--2004 | 27 | విజయ | 2013--2014 |
| 8 | భావ | 1994--1995 | 18 | తారణ | 2004--2005 | 28 | జయ | 2014--2015 |
| 9 | యువ | 1995--1996 | 19 | పార్థివ | 2005--2006 | 29 | మన్మథ | 2015--2016 |
| 10 | ధాతృ | 1996--1997 | 20 | వ్యయ | 2006--2007 | 30 | దుర్ముఖ | 2016--2017 |

| సంఖ్య | సంవత్సరము | ఆంగ్ల వత్సరం | సంఖ్య | సంవత్సరము | ఆంగ్ల వత్సరం | సంఖ్య | సంవత్సరము | ఆంగ్ల వత్సరం |
|---|---|---|---|---|---|---|---|---|
| 31 | హేవిలంబి | 2017--2018 | 41 | ప్లవంగ | 2027--2028 | 51 | పింగళ | 2037--2038 |
| 32 | విలంబి | 2018--2019 | 42 | కీలక | 2028--2029 | 52 | కాలయుక్తి | 2038--2039 |
| 33 | వికారి | 2019--2020 | 43 | సౌమ్య | 2029--2030 | 53 | సిద్ధార్థీ | 2039--2040 |
| 34 | శార్వరీ | 2020--2021 | 44 | సాధారణ | 2030--2031 | 54 | రౌద్ర | 2040--2041 |
| 35 | ప్లవ | 2021--2022 | 45 | విరోధికృత్ | 2031--2032 | 55 | దుర్మతి | 2041--2042 |
| 36 | శుభకృత్ | 2022--2023 | 46 | పరీధావి | 2032--2033 | 56 | దుందుభి | 2042--2043 |
| 37 | శోభకృత్ | 2023--2024 | 47 | ప్రమాదీ | 2033--2034 | 57 | రుధిరోద్గారి | 2043--2044 |
| 38 | క్రోధి | 2024--2025 | 48 | ఆనంద | 2034--2035 | 58 | రక్తాక్షి | 2044--2045 |
| 39 | విశ్వావసు | 2025--2026 | 49 | రాక్షస | 2035--2036 | 59 | క్రోధన | 2045--2046 |
| 40 | పరాభవ | 2026--2027 | 50 | నల | 2036--2037 | 60 | అక్షయ | 2046--2047 |

## 7.4 అయనములు



**అయనము** అంటే గతి. ఇది రెండు రకాలు. 1. దక్షిణాయనము 2. ఉత్తరాయణము.

**అయనం సూర్యగోళస్య దక్షిణోత్తరభేదతః। గణ్యతే చ ద్విధా లోకే జ్యౌతిషస్య బుధైః కిల।**

సూర్యుడి గతి వర్తులాకారముగా ఉండటం లేదని, దీర్ఘ వృత్తంగా ఉంటున్నదని పరిశీలించిన ఖగోళ శాస్త్రజ్ఞులు, ఈ దీర్ఘ వృత్తంలో సూర్యుడి గతి దక్షిణ భాగముపైపుకున్నట్లైతే **దక్షిణాయనము** అనీ, ఉత్తరముపైపుకు ఉన్నట్లైతే **ఉత్తరాయణము** అన్నారు. ఉత్తరాయణము సర్వ కర్మలను ఆచరించడానికి శుభావహము.

సూర్యుడు కర్కాటక రాశిని ప్రవేశించినది మొదలు మకర రాశి ప్రవేశము వరకు ఆరు మాసములు **దక్షిణాయనము** (సుమారుగా ఆషాఢ/ శ్రావణ మాసము మొదలు పుష్య /మాఘ మాసము వరకు సూర్యుడు దక్షిణమునకు సంచరించును). సూర్యుడు మకర రాశిని ప్రవేశించినది మొదలు కర్కాటక రాశి ప్రవేశము వరకు ఆరు మాసములు **ఉత్తరాయణము** (పుష్య /మాఘ మాసము మొదలు ఆషాఢ/ శ్రావణ మాసము వరకు సూర్యుడు ఉత్తరమునకు సంచరించును).

## 7.5 పంచాంగాలు

తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలు పంచాంగాలని తెలుసుకున్నాం. ఇవి సూర్య. చంద్ర గతులపైనే ఆధారపడి ఉంటాయని కూడ తెలుసుకున్నాం.

వీటిలో వారానికీ సూర్యుడి గతికీ సంబంధమున్నది. అందుకే సూర్యుడివలె వారం కూడ స్థిరంగా ఉంటుంది. వారం అంటే, మళ్ళీ మళ్లీ అని అర్థం. దీనికి వాస్తవానికి **వాసర** అని పేరు. ఒక పగలు, రాత్రి కలిపి ఒక వాసరమవుతుంది. అయితే, వ్యవహారంలో మాత్రం ప్రధానంగా పగటిని వాసరమని పిలుస్తారు. (ప్రస్తుతకాలంలో కూడ day అని పిలిచినపుడు పగటికీ, రోజంతటికీ కూడ సంకేతమే. సందర్భాన్ని బట్టి అర్థం చేసుకుంటాం.)

**7.6 వారాలు** ఏడు. ఇవి 7 గ్రహాల పేర్లతో ప్రసిద్ధమైనాయి. పాశ్చాత్యులుకూడ ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు.

**భాన్విందు భౌమ సౌమ్యాశ్చ బృహస్పతి భృగు స్థిరాః। వాసరా స్సప్త లోకే హి ప్రసిద్ధా స్సర్వకర్మసు॥**

1. ఆదివారము (భానువాసరః) 2. సోమ వారం (ఇందు వాసరః) 3. మంగళ వారం (భౌమ వాసరః) 4. బుధ వారం (సౌమ్య వాసరః) 5. గురువారం (బృహస్పతి వాసరః) 6. శుక్రవారం (భృగువాసరః) 7. శనివారం (స్థిర వాసరః)। ఆ గ్రహాల పర్యాయ నామాన్నిబట్టి, కొన్ని ప్రాంతాలలో వారాల పేర్లు మార్చుకుంటూ ఉంటారు.

## 7.7 **తిథులు పదిహేను**

వారముతప్ప, మిగిలినవి నాలుగు అంగాలు ప్రధానంగా చంద్రుడి గతిపైన ఆధారపడి ఉన్నాయి. వాటిలో అత్యంత ముఖ్యమైనది తిథి. చంద్రుడు పూర్ణముగా కనిపిస్తే పూర్ణిమ. చంద్రుడు కనబడని రోజు అమావాస్య. (సూర్యుడితో పాటుగా చంద్రుడు కలిసి ఉంటాడు కాబట్టి అమావాస్య అనే పేరు వచ్చింది).

**ప్రతిపచ్చ ద్వితీయా పై తృతీయా చ చతుర్థికా।**

**పంచమీ చ తథా షష్ఠీ సప్తమీ చాష్టమీ తిథిః॥**

**నవమీ దశమీ చైకా దశీ చ ద్వాదశీ తిథిః।**

**త్రయోదశీ చైవ చతుర్దశీ స్యాత్ ప్రతి పక్షకే॥**

**అమావాస్యా పౌర్ణమాసీ పర్వణీ కథితే ఉభే।**

**ఏతాః పఞ్చదశ ప్రోక్తాః తిథయో మునిభి శ్శుభాః॥**

పూర్ణిమకూ, అమావాస్యకు మధ్య ఉండే 14 రోజులను ప్రతిపత్ (పాడ్యమి), ద్వితీయా, తృతీయా, చతుర్థీ, పంచమీ, షష్ఠీ, సప్తమీ, అష్టమీ, నవమీ, దశమీ, ఏకాదశీ, ద్వాదశీ, త్రయోదశీ, చతుర్దశీ అనే పేర్లతో పిలుస్తారు.

వీటిలో చతుర్థీ, షష్ఠీ, అష్టమీ, ద్వాదశీ, చతుర్దశీ పక్షచ్ఛిద్ర తిథులని పేరు. చతుర్థీ, నవమీ, చతుర్దశీ - వీటిని రిక్తతిథులని అంటారు. వీటిలో శుభకార్యాలు చేయకపోవడం మంచిది.

మరియు నంద తిథులు, భద్ర తిథులు, జయ తిథులు ప్రశస్తమైనవి. సాధారణంగా విదియ, తదియ, పంచమీ, సప్తమీ, దశమీ, ఏకాదశీ ఉత్తమమైన తిథులు.

### 7.8 నక్షత్రాలు 27

ఆకాశంలో చంద్రుడి గతిని పరిశీలిస్తే, నెల మొత్తంమీద ఒక్కో నక్షత్ర మండలముతో పాటుగా సంచరిస్తున్నట్లు గోచరిస్తున్నది. దీనినే పురాణ గాథలో అందంగా, ఆ నక్షత్రదేవతలు చంద్రుడి భార్యలు అని వివరించారు. వాస్తవానికి ఈ పేర్లతో ఉన్నది ఒక నక్షత్రగోళం కాదు. కొన్ని నక్షత్ర తేజః పుంజాల సమూహం. అందువల్లే వేదంలో కొన్ని చోట్ల ద్వివచనం, మరికొన్నిచోట్ల బహువచనాలను, కొన్ని చోట్ల ఏకవచనాలను ప్రయోగించారు.

ఈ నక్షత్ర మండలాల గురించిన విస్తారమైన ప్రస్తావన వేదమంత్రాలలో ఉన్నది. జ్యోతిస్సు అంటే నక్షత్రము. దీనికి సంబంధించిన విషయము కాబట్టే **జ్యోతిష్యము** అనే పేరు కూడ వచ్చినది. కాబట్టి, కష్టాలలో ఉండేవారు, నక్షత్రాలను, వాటి అధిదేవతలనూ స్మరించేందుకై నక్షత్ర జపం అనే సంప్రదాయం కూడ ప్రసిద్ధమైనది.

**నక్షత్రాణ్యథ వక్ష్యన్తే వేదోక్త క్రమ నామతః।**
**కృత్తికా రోహిణీ చైవ మృగశీర్ష స్తథా ర్ద్రకా।।**
**పునర్వసూ తిష్య ఏవ తథాఽఽశ్రేషా మఘాః క్రమాత్।**
**పూర్వోత్తరే చ ఫల్గున్యౌ చ హస్త శ్చిత్రోపి తారకాః।।**
**నిష్ట్యా విశాఖే సంఖ్యాతే అనూరాధా హి జ్యేష్ఠకా।**
**మూలః పూర్వోత్తరాషాఢా అభిజిచ్చ విశేషభం।।**

**శ్రోణా శ్రవిష్ఠా శ్చ శత భిషగ్వేదే తు చోదితః। ।**

**పూర్వోత్తరాః ప్రోష్ఠపదాః రేవత్యశ్వయుజౌ తతః।।**

**ఉత్తమా తారకోక్తాఽప భరణ్యో భాని ఖే క్రమాత్।**

**అశ్విన్యాదీని వేదాంగే నక్షత్రాణి స్మృతాని వై।।**

వేదములో, కృత్తికతో ప్రారంభించి ఈ నక్షత్రముల వరుస క్రమాన్ని చెప్పారు. కానీ, లోకంలో సాధారణంగా జ్యోతిష్కులంతా అశ్వినీ నక్షత్రముతో గణన ప్రారంభిస్తారు. అభిజిత్ అనే నక్షత్రం ఉత్తరాషాఢ, శ్రవణ నక్షత్రాల మధ్యనున్నది. అక్కడక్కడా, దీనిని పరిగణిస్తారు.

ఈ నక్షత్రాలలో కొన్నిటిని పుంలింగములోనూ, మరికొన్నిటిని స్త్రీలింగములోనూ బోధించారు. (నక్షత్రదేవతలకు స్వేచ్ఛ ప్రకారంగా తమ లింగాన్నీ, రూపాన్నీ మార్చుకునే శక్తిని పరమేశ్వరుడు ప్రసాదించాడని పురాణ గాథ)

**1. (అశ్వినీ) అశ్వయుఙ్నక్షత్రం 2. (అప) భరణీ నక్షత్రం 3. కృత్తికా నక్షత్రం 4. రోహిణీ నక్షత్రం 5. మృగశీర్ష నక్షత్రం 6. ఆర్ద్రా నక్షత్రం 7. పునర్వసు నక్షత్రం 8. తిష్య నక్షత్రం 9. ఆశ్రేషా నక్షత్రం 10. మఘా నక్షత్రం 11. పూర్వ ఫల్గునీ నక్షత్రం 12. ఉత్తర ఫల్గునీ నక్షత్రం 13. హస్త నక్షతం 14. చిత్రా నక్షత్రం 15. (స్వాతీ) నిష్ట్యా నక్షత్రం 16. విశాఖా నక్షత్రం 17. అనూరాధ నక్షత్రం 18. జ్యేష్ఠా నక్షత్రం 19. మూల నక్షత్రం 20. పూర్వాషాఢా నక్షత్రం 21. ఉత్తరాషాఢా నక్షత్రం (21 అభిజిత్ నక్షత్రం) 22. (శ్రవణ) శ్రోణా నక్షత్రం 23. (ధనిష్ఠ) శ్రవిష్ఠా నక్షత్రం 24. శతభిషఙ్నక్షత్రం 25. (పూర్వాభాద్ర) పూర్వప్రోష్ఠపద నక్షత్రం 26. (ఉత్తరాభాద్ర) ఉత్తర ప్రోష్ఠపద నక్షత్రం 27. రేవతీ నక్షత్రం**

**7.9 యోగములు ఇరవై ఏడు.** ఇవి సూర్యచంద్ర గతుల సమన్వయాన్ని సూచిస్తాయి. ఆయా యోగాన్ని బట్టి, ఆనాటి ఫలితాన్ని కొంతవరకు ఊహించవచ్చు.

**విష్కంభః ప్రీతి రాయుష్మాన్ సౌభాగ్యం శోభనం తథా।**

**అతిగండ స్సుకర్మాచ ధృతి శ్శూల శ్చ గండకః।।**

**వృద్ధిర్ ధ్రువశ్చ వ్యాఘాతో హర్షో వజ్రశ్చ సిద్ధికః।**

**వ్యతీపాతో వరీయాం శ్చ పరిఘు శ్శివ సిద్ధకౌ।**

**సాధ్య శ్శుభశ్చ శుక్లో వై బ్రహ్మేంద్ర శ్చైవ వైధృతిః।।**

**యోగా జ్యోతిశ్శాస్త్ర ముఖ్యాః కథితా స్సప్తవింశతిః।।**

1) విష్కంభ యోగము 2) ప్రీతి యోగము 3) ఆయుష్మద్యోగము 4) సౌభాగ్య యోగము 5) శోభన యోగము 6) అతిగండ యోగము 7) సుకర్మ యోగము 8) ధృతి యోగము 9) శూల యోగము 10) గండ యోగము 11) వృద్ధి యోగము 12) ధ్రువ యోగము 13) వ్యాఘాత యోగము 14) హర్ష యోగము 15) వజ్ర యోగము 16) సిద్ధి యోగము 17) వ్యతీపాత యోగము 18) వరీయో యోగము 19) పరిఘ యోగము 20) శివ యోగము 21) సిద్ధ యోగము 22) సాధ్య యోగము 23) శుభ యోగము 24) శుక్ల యోగము 25) బ్రహ్మ యోగము 26) ఐంద్ర యోగము 27) వైధృతి యోగము

## 7.10 కరణములు పదకొండు.

కరణములు పంచాంగాలలో చివరివి. ఇవి ప్రతి తిథిలో సగభాగమని విద్వాంసులు చెబుతారు. కరణాలు మొత్తం 11. వీటిలో 4 స్థిరమైనవి - అమావాస్య, పూర్ణిమ దగ్గర ఉంటాయి. మిగిలిన ఏడు చరమైన కరణములు, ఒక చాంద్రమాసములో, ఎనిమిది సార్లు చర కరణాలు, ఒకసారి స్థిర కరణాలు వస్తాయి.

(8 x 7 = 56 + 4 = 60). మొత్తం 30 తిథులు కాబట్టి, ఒకతిథికి రెండు కరణముల చొప్పున 60 కరణాలు ప్రతినెలలో ఉంటాయి.

| తిథయః | శుక్ల పక్షే | కృష్ణ పక్షే |
|---|---|---|
| ప్రతిపత్ | (కింస్తుఘ్న) కౌస్తుభ -బవ | బాలవ - కౌలవ |
| ద్వితీయా | బాలవ - కౌలవ | తైతిల — గరజ |
| తృతీయా | తైతిల - గరజ | వణిక్ — భద్ర (విష్టి) |
| చతుర్థీ | వణిక్ — భద్ర (విష్టి) | భవ - బాలవ |
| పంచమీ | భవ - బాలవ | కౌలవ — తైతిల |
| షష్ఠీ | కౌలవ - తైతిల | గరజ- వణిజ |
| సప్తమీ | గరజ - వణిజ | భద్ర (విష్టి) - బవ |
| అష్టమీ | భద్ర - బవ | బాలవ - కౌలవ |
| నవమీ | బాలవ - కౌలవ | తైతిల — గరజ |
| దశమీ | తైతిల - గరజ | వణిక్ - భద్ర(విష్టి) |
| ఏకాదశి | వణిక్ - భద్ర(విష్టి) | బవ- బాలవ |

| | | |
|---|---|---|
| ద్వాదశి | బవ- బాలవ | కౌలవ- తైతిల |
| త్రయోదశి | కౌలవ- తైతిల | గరజ- వణిక్ |
| చతుర్దశి | గరజి - వణిక్ | భద్ర(విష్టి) - శకుని |
| పూర్ణిమ | వణిక్ - భద్ర(విష్టి) | అమావాస్య- చతుష్పాత్ - నాగ |

చరాణి కరణాన్యేవం భవో బాడబ కౌలవౌ। తైతిలో గరజశ్చైవ వణిగ్ భద్రశ్చ సప్తమః।।

స్థిరాణి కరణాన్యాహూ రాకామావాస్యయోః క్రమాత్। కౌస్తుభశ్శకుని శ్చైవ చతుష్పాన్నాగ ఇత్యపి।।

**7.11 పక్షములు రెండు.**

**చంద్ర వృద్ధి క్షయ కృతౌ శుక్ల కృష్ణేతి పక్షకౌ।।**

పక్షము అంటే ఒక పక్క. నెలకు రెండు పక్కలను శుక్ల పక్షము, కృష్ణ పక్షము అంటారు. చంద్రుడు వృద్ధి చెంది పూర్ణిమతో సమాప్తమయ్యేది శుక్ల పక్షము లేద శుద్ధ పక్షము. చంద్రుడు క్షీణిస్తూ అమావాస్యతో సమాప్తమయ్యేది కృష్ణ పక్షము లేక బహుళ పక్షము. ప్రతి పక్షములో 15 తిథులు ఉంటాయి. అన్ని శుభకార్యాలకు శుక్ల పక్షము ఉత్తమమైనది.

**7.12 మాసములు పన్నెండు.**

**చాంద్ర మాసం** - శుక్ల కృష్ణ పక్షములు రెండూ కలిస్తే ఒక మాసము ఏర్పడుతుంది. చంద్రుడి గతిని, వృద్ధి క్షయాలను (పెరుగుదల, తరుగుదలను) బట్టి 15 తిథులను గణిస్తారు. ఈ విధానంలో, శుక్ల, రెండు పక్షాలు కలిస్తే ఒక మాసం. దీనినే **చాంద్ర మాసం** అంటారు.

**చైత్ర వైశాఖ జ్యేష్ఠా వా ఆషాఢ శ్శ్రావణోపి చ।**

**భాద్రపదాశ్వినౌ చేతి కార్తికో, మార్గశీర్షకః।**

**పుష్యో మాఘః ఫాల్గునశ్చ మాసా ద్వాదశ కీర్తితాః।।**

చైత్రము, వైశాఖము, జ్యేష్ఠము, ఆషాఢము, శ్రావణము, భాద్రపదము, ఆశ్వయుజము, కార్తికము, మార్గశిరము, పుష్యము, మాఘము, ఫాల్గునము.

**సౌరమాసం** – పూర్వం చెప్పుకున్నట్లుగా సూర్యుడి గతిని బట్టి, 30 డిగ్రీలు (కోణాల) గతిని బట్టి నెలను లెక్కిస్తే, అది సౌరమాసం అవుతుంది. సూర్యుడున్న రాశిని బట్టి, ఆయా రాశుల పేర్లతోనే మాసాలుగా వ్యవహరించబడతాయి..

సాధారణంగా సూర్యుడి సంక్రమణం (పై రాశిలోకి సూర్యుడు వెళ్ళడం) ఆంగ్ల మాసం మధ్యలో జరుగుతుంది. అప్పటినుండి సౌరమాసం ప్రారంభమవుతుంది. మేష మాసం, వృషభ మాసం, మిథున మాసం, కర్కాటక మాసం, సింహ మాసం, కన్యా మాసం, తులా మాసం, వృశ్చిక మాసం, ధనుర్మాసం, మకర మాసం, కుంభ మాసం, మీన మాసం అనే పేర్లతో సౌరమానంవారు వ్యవహరిస్తారు. మేషమాసం ప్రారంభమే వారికి నూతన సంవత్సరాది.

## 7.13 సౌరమాస చాంద్రమాసముల సమన్వయం

సూర్య, చంద్రగతులను బట్టి మాసములు ఏర్పడతాయని తెలుసుకున్నాం. చంద్రుడు ఒకసారి భూమిని చుట్టడానికి సుమారుగా 29 రోజుల 12 గంటల 43నిముషాలు పడుతుంది. (దీనిని బట్టి, చాంద్ర సంవత్సరం కూడ సుమారుగా 354 రోజులు ఉంటుంది.)

ఇక సూర్యుడి గతిని బట్టి, సుమారుగా ఒకనెల 30 రోజుల 10 గంటలు పడుతుంది. సంవత్సరము కూడ 365 రోజుల 5 గంటలు పడుతుంది. ఈ రెండిటి మధ్యన ఉండే సుమారు 11 రోజుల వ్యత్యాసాన్ని తగ్గించడానికై, ప్రతి చాంద్రమాసంలోనూ ఒకసారి సూర్యసంక్రమణం ఉండేట్లుగా జ్యోతిష్కులు గణితం చేస్తారు. సుమారుగా మూడు సంవత్సరాల తరువాత ఒకసారి, ఒకే చాంద్రమాసంలో రెండు సంక్రమణాలు వచ్చేట్లుగా గణిస్తారు. దానిని అధిక మాసం అంటారు. (ఒకపుడు, చాంద్రమాసంలో సంక్రమణం కలగకపోతే, దానిని క్షయమాసం అంటారు. అంటే రెండు చాంద్రమాసాలు ఒకే సారి వచ్చినట్లు లెక్క).

## 7.14 ఋతువులు ఆరు

సూర్యుడి గతిని బట్టి, భూగోళానికి సూర్యగోళానికి మధ్య మారే దూరాలను బట్టి, వాతావరణంలో కలిగే మార్పులే ఋతువులు. ఇవి ఆరు. రెండు నెలలు కలిపి ఒక ఋతువుగా పరిగణించబడుతున్నాయి.

**వసన్త గ్రీష్మౌ వర్షాశ్చ, శరద్ధేమన్త శైశిరాః। అయనాత్ సుర్యగోళస్య ఋతవ షడ్ భవన్తి హి॥**

1. చైత్రము, వైశాఖము - వసంత ఋతువు
2. జ్యేష్ఠము, ఆషాఢము - గ్రీష్మ ఋతువు
3. శ్రావణము, భాద్రపదము - వర్ష ఋతువు
4. ఆశ్వయుజము, కార్తికము - శరదృతువు
5. మార్గశిరము, పుష్యము - హేమంత ఋతువు
6. మాఘము, ఫాల్గునము - శిశిర ఋతువు

### 7.15 తారాబలం చూచు పద్ధతి

1. **జన్మనక్షత్ర మారభ్య నిత్యభాంతం చ గణ్యతే।**

**నవసంఖ్యా హృతం భాగం నవతారాః ప్రకీర్తితాః।।**

జన్మ నక్షత్రము మొదలుకొని నిత్య (ఆనాటి) నక్షత్రము వరకు లెక్కించ వలెను. ఆ మొత్తమును తొమ్మిదిచే భాగించగా, శేషమును బట్టి ఫలితమును చెప్పవలెను.

2. జన్మసంపద్విపత్ క్షేమ ప్రత్యక్సాధన నైధనమ్।

మిత్రం పరమ మైత్రంచ నవ తారాః ప్రకీర్తితాః।।

1. జన్మతార 2. సంపత్తార 3. విపత్తార 4. క్షేమతార 5. ప్రత్యక్ తార 6. సాధనతార 7. నైధనతార 8. మిత్ర తార 9. పరమమిత్ర తార అనునవి తొమ్మిది విధములైన తారలు.

3. **జన్మభం దేహనాశాయ సంపత్సంపద ఏవ చ।।**

**విపచ్చ కార్యనాశాయ క్షేమం క్షేమకృతే భవేత్।**

**ప్రత్యక్చ కార్యనాశాయ సాధనం కార్యసాధనే।**

**నైధనం నిధనాయ స్యా న్మిత్రం చ సుఖ సంపదే।**

**సుఖాయ పరమం మైత్రం తారాబలమితి క్రమాత్।।**

1. జన్మతార - దేహనాశనము కొరకు 2. సంపత్తార - సంపద కొరకు 3. విపత్తార - కార్యనాశనము కొరకు 4. క్షేమతార - క్షేమము కొరకు 5. ప్రత్యక్ తార - కార్యనాశనము కొరకు 6. సాధనతార - కార్యసాధన కొరకు 7. నైధనతార - మరణము కొరకు 8. మిత్రతార - సుఖసంపదల కొరకు 9. పరమమైత్రతార - సుఖము కొరకు - ఈ విధముగా ఫలితములు చూసుకొనవలెను.

సూచన - నక్షత్రాలు 27. వీటిని 3 విభాగాలు చేయగా, ఒక్కో విభాగాన్ని ఒక నవకమంటారు. తప్పని సరి పరిస్థితులలో, ఈ క్రిందివిధంగా సమన్వయం చేయాలి. మొదటి నవకములో జన్మతారనూ, రెండవ నవకములో విపత్తారనూ, మూడవ నవకములో ప్రత్యక్తారనూ, మూడు నవకాలలోనూ నైధనతారను ఎటువంటి పరిస్థితిలోనూ వదిలిపెట్టేయాలి.

## 7.16 చంద్రబలము చూచు పద్ధతి

**జన్మానల ఋతౌ సప్త దశమైకాదశే శుభః।**

**అబ్ధ్యష్ట ద్వాదశే కృష్ణే శుక్లే ద్వినవ పంచమే-।।**

**యథా మాతా సుతాన్ రక్షేత్ తథా రక్షతి చంద్రమాః।**

తన జన్మరాశినుండి జన్మ, తృతీయ, షష్ఠ, సప్తమ, దశమ, ఏకాదశ స్థానములలో ఉన్నటువంటి చంద్రుడు శుభకరుడు.

కృష్ణ పక్షమునందు ముహూర్తము పెట్టినట్లైతే, తన జన్మరాశినుండి నాలుగు, ఎనిమిది, పన్నెండవ స్థానాలలోనూ, శుక్ల పక్షము నందు ద్వితీయ, నవమ, పంచమ స్థానములయందున్నట్లైతే చంద్ర బలం బాగుంటుంది. ఆ స్థానాలలో ఉన్న చంద్రుడు తల్లి కుమారులను రక్షించినంతగా కాపాడతాడు.

. **యాత్రా వివాహ సీమంత మౌంజీ బంధన భుక్తిషు ।**

**విద్యారంభే చ తారాయాః ప్రధానం బలమిందువత్।।**

ప్రయాణ, వివాహ, సీమంత, ఉపనయన, అన్నప్రాశనము, విద్యారంభములలో తారాబలము మరియు చంద్రబలము రెండూ ప్రధానమైనవే.

## 7.17 నక్షత్ర నామాని

**అశ్విన్యాచ భరణ్యశ్చ కృత్తికా రోహిణీ తథా।**

**మృగశీర్ష స్తథార్ద్రా చ పునర్వస్వృక్ష పుష్యకౌ।।**

**ఆశ్రేషాశ్చ మఘాశ్చైవ ఫల్గున్యౌ పూర్వ ముత్తరమ్।**

**హస్త శ్చిత్ర స్తథా స్వాతీ విశాఖే చానురాధకాః ।।**

**జ్యేష్ఠా మూల స్తథాషాఢాః పూర్వోత్తర విభేదతః।**

**శ్రోణా శ్రవిష్ఠకాః వారుణర్క్షం శతభిషక్ పరమ్।।**

**పూర్వప్రోష్ఠపదా శ్చైవ ఉత్తరా అపి కీర్తితాః।**

**రేవత్యంతాని గగనే భాని వై సప్తవింశతిః।।**

ఈ విధంగా 27 నక్షత్రాలను తెలుసుకోవాలి. మరియు ప్రతి నక్షత్రానికి 4 పాదాలుంటాయని తెలుసుకోవాలి. (27 x 4 = 108) ఈ 108 పాదాలను 12 రాశులతో భాగిస్తే ఒక్కో రాశిలో 9 పాదాలు వస్తాయి.

**సప్తవింశతిభం జ్యోతి శ్చక్రం తిమిర వాయుజమ్।**

**తదుష్ణాంశో ర్భపే ద్రాశి ర్నవర్క్ష చరణాంకితః।।**

గోళాంధకారమునందు వాయువు వలన పుట్టిన జ్యోతిశ్చక్రం (శింశుమార చక్రము) 27 నక్షత్రములు కలిగి యున్నది. ఇచట తొమ్మిది నక్షత్రపాదములను కలిగి, (సూర్యుడి రాశి) - మేష రాశితో ప్రారంభమవుతున్నది. అనగా అశ్విన్యాది 27 నక్షత్రములకు 108 పాదములు గనుక, ఒక రాశికి తొమ్మిది పాదముల చొప్పున, మేష రాశి మొదలు మీన రాశి పర్యంతము క్రమముగా చూచుకొనవలెను.

## 7.18 మేషాది రాశులు

**మేషో గౌర్మిథునం కర్కి హరిః కన్యా వణిక్తతః।**

**కౌర్పి చాపౌ నక్ర కుంభౌ మీనో మేషాదితో భవేత్।।**

1. మేషః - మేషము 2. గౌః - వృషభము 3. మిథునం - మిథునము 4. కర్కిః - కర్కాటకము 5. హరిః - సింహము 6. కన్యా - కన్యా 7. వణిక్ - తులా 8. కౌర్పిః - వృశ్చికము 9. చాపమ్ - ధనుస్సు 10. నక్రః - మకరము 11. కుంభః - కుంభము 12. మీనః - మీనము. ఈ రాశి క్రమంలో మేషము మొదటిది.

## 7.19 ప్రతిరాశిలో ఉండే నక్షత్రపాదములు

| ప్రతిరాశిలో ఉండే నక్షత్రపాదములు | | రాశి | రాశ్యధిపతి |
|---|---|---|---|
| అశ్వినీ, భరణీ, కృత్తికాః పాదం | - | మేషః | (అంగారకుడు) |
| కృత్తికా త్రయః పాదాః , రోహిణీ మృగశిరార్ధం | - | వృషభః | (శుక్రుడు) |
| మృగశిరార్ధం, ఆర్ద్రా, పునర్వస్వో స్త్రయో | - | మిథునం | (బుధుడు) |
| పునర్వసు పాదః, పుష్యమ్యాశ్రేషాన్తమ్ | - | కర్కాటకః | (చంద్రుడు) |
| మఘా, పూర్వఫల్గు, న్యుత్తరాః పాదః | - | సింహః | (సూర్యుడు) |
| ఉత్తరా త్రయః పాదాః, హస్త చిత్తార్ధం | - | కన్యా | (బుధుడు) |
| చిత్తార్ధం, స్వాతీ విశాఖా త్రయః పాదాః | - | తులా | (శుక్రుడు) |
| విశాఖా పాదం, అనూరాధా, జ్యేష్ఠాన్తం | - | వృశ్చికం | (అంగారకుడుః |
| మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ పాదః | - | ధనుః | (బృహస్పతి) |
| ఉత్తరాషాఢా త్రయః పాదాః, శ్రవణ, ధనిష్ఠార్ధం | - | మకరః | (శని) |
| ధనిష్ఠార్ధం, శతభిషక్, పూర్వాభాద్రా త్రయః పాదాః | - | కుంభం | (శని) |
| పూర్వాభాద్ర పాదః, ఉత్తరాభాద్ర ,రేవత్యంతం | - | మీనః | (బృహస్పతి) |

## 7.20 రాశ్యధిపతులు

**సింహస్యాధిపతి స్సూర్యః కర్కటస్య నిశాకరః।**

**మేష వృశ్చికయో ర్భౌమః కన్యా మిథునయో ర్బుధః।।**

**కోదండ మీనయో ర్మన్త్రీ తులా వృషభయో ర్భృగుః।**

**నక్రస్య కుంభ రాశేశ్చ నాయక స్సూర్యనందనః ।।**

సింహ రాశికి - **సూర్యుడు**, కర్కాటక రాశికి - **చంద్రుడు**, మేష, వృశ్చిక రాశులకు - **అంగారకుడు**, కన్యా, మిథున రాశులకు - **బుధుడు**, ధనుస్సు, మీన రాశులకు - **బృహస్పతి**. తుల, వృషభ రాశులకు – **శుక్రుడు**, మకర కుంభ రాశులకు - **శనైశ్చరుడు**, అధిపతులు.

| | | | |
|---|---|---|---|
| 12 (కేతువు)<br>మీనం (బృహస్పతి) | 1<br>మేషం (అంగారకుడు) | 2<br>వృషభం (శుక్రుడు) | 3<br>మిథునం (బుధుడు) |
| 11<br>కుంభం (శని) | **రాశి చక్రము** | | 4<br>కర్కాటకం (చంద్రుడు) |
| 10<br>మకరం (శని) | **రాశులు – అధిపతులు** | | 5<br>సింహం (సూర్యుడు) |
| 9<br>ధనుస్సు (బృహస్పతి) | 8<br>వృశ్చికం (అంగారకుడు) | 7<br>తుల (శుక్రుడు) | 6 (రాహువు)<br>కన్యా (బుధుడు) |

గ్రహ మైత్రి ⇨

| గ్రహము | సూర్య | చంద్ర | కుజ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|
| మిత్రుడు | చంద్ర, కుజ, గురు | రవి, బుధ | రవి, చంద్ర, గురు | రవి, శుక్ర | రవి, చంద్ర, కుజ | బుధ, శని | బుధ, శుక్ర |
| సముడు | బుధ | కుడ, గురు, శుక్ర, శని | శుక్ర, శని | కుజ, గురు, శని | శని | కుజ, గురు | గురు |
| శత్రువు | శుక్ర, శని | - | బుధ | చంద్ర | బుధ, శుక్ర | రవి, చంద్ర | రవి, చంద్ర, కుజ |

## 7.21 గ్రహముల ఉచ్చ నీచ స్థితులు

గ్రహస్థితులను భూమిపై స్థితిగతులు మారతాయని మహర్షులు దీర్ఘకాల పరిశీలనతో ప్రతిపాదించారనీ తెలుసుకున్నాం. మనుష్య జీవితంలో పుట్టిన లగాయితు, గ్రహముల మహాదశలు అంతర్దశలను బట్టి ఫలితాలను సూచించవచ్చు. దీనిని జాతక ఫలితము అంటారు.

ఇలాగాక, ప్రపంచమునకు సమష్టిగా చెప్పాలంటే జగల్లగ్నమును బట్టి ఫలితాలను చెబుతారు. ఇలా వ్యక్తులకూ, ప్రపంచానికీ కూడ గ్రహగతుల ప్రభావం ఉంటుంది. ఏ స్థితిలో ఉన్న గ్రహమువల్ల ఎటువంటి ఫలితము కలుగుతుందో సూచించే పట్టికను పరిశీలిద్దాం.

ప్రతిరాశిలోనూ 30 అంశలు లేక భాగాలు (డిగ్రీలు) ఉంటాయి. వాటిని నిముషాలు, గంటలు, నెలల్లోకి మార్చుకుంటే సత్ఫలితాలు, దుష్ఫలితాలు తెలుస్తాయి. ఈ గడులలో, మొదట సూచించినవి (లావు అంకెలు) ఉచ్చాంశలు. ఆ ఉచ్చాంశలలో చివరి అంశ పరమోచ్చాంశ అనబడుతుంది. ఉచ్చరాశిలోని ఉచ్చాంశలు పోగా, మిగిలినవి మిత్రాంశలు.

అజ వృషభ మృగాంగనై కుళీరా ఝుష వణిజౌ చ దివాకరాది తుఙ్గాః।

దశ శిఖి మనుయుక్ తిథీన్ద్రియాంశైః త్రినవక వింశతిభ్య తేఽస్త నీచాః।।

| గ్రహముల ఉచ్చ నీచ రాశులు, అంశలు | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | ఆదిత్యః | | చన్ద్రః | | కుజః | | బుధః | | | గురుః | | శుక్రః | | శనిః | |
| ఉచ్చరాశిః | మేషః | | వృషభః | | మకరః | | కన్యా | | | కర్కాటకః | | మీనః | | తులా | |
| ఉచ్చాంశలు | **10** | 20 | **3** | 27 | **28** | 2 | **15** | 5 | 10 | **5** | 25 | **27** | 3 | **20** | 10 |
| పరమోచ్చాంశ | **10వది** | | **3 వది** | | **28 వది** | | **15 వది** | | | **5 వది** | | **27 వది** | | **20 వది** | |
| నీచరాశిః | తులా | | వృశ్చికః | | కర్కాటకః | | మీనః | | | మకరః | | తులా | | మేషః | |
| నీచాంశలు | **10** | 20 | **3** | 27 | **28** | 2 | **15** | 5 | 10 | **5** | 25 | **27** | 3 | **20** | 10 |
| పరమనీచాంశ | **10వది** | | **3 వది** | | **28 వది** | | **15 వది** | | | **5 వది** | | **27 వది** | | **20 వది** | |

## 7.21 నామ నక్షత్ర వివేకము

శిశువులకు నామకరణం చేసేటపుడు, ఆయా నక్షత్ర పాదాలను బట్టి, పేరుపెట్టే సంప్రదాయం లోకములో ఉన్నది. ఆ నక్షత్రాన్ని బట్టి, వచ్చే అక్షరముతో పేరు ప్రారంభిస్తారు.

చూ చే చో లా శ్వినో రేవ లీ లూ లే లో భరణ్యపి।
అ ఇ ఉ ఏ కృత్తికాశ్చ , ఓ వా వీ వూ చ రోహిణీ ॥1॥
వే వో కా కీ మృగశిరః, కూ ఖం జ చ్ఛా చ రౌద్రకమ్।
కే కో హా హీ పునర్వస్వోః, హూ హే హో డ చ పుష్య భమ్ ॥2॥
డీ డూ డే డో తు చాశ్రేషా, మా మీ మూ మే మఘాస్తథా।
మో టా టీ టూ త్వర్యభస్య, టే టో పా పీ తు భగస్య చ ॥3॥
పూ ష ణా థ చ హస్తస్య పే పో రా రీ చ చిత్త భమ్।
రూ రే రో తా వాయు తారా, తీ తూ తే తో విశాఖ భమ్ ॥4॥
నా నీ నూ నే అనూరాధా నో యా యీ యూ తు జ్యేష్ఠ భమ్।
యే యో బా బీ చ మూలర్క్షం, బూ ధా భా ఢా చ తోయ భమ్ ॥5॥
బే బో జా జీ వైశ్వదేవం, జూ జే జో ఖ చ విష్ణు భమ్।
గా గీ గూ గే వాసవం చ, గో సా సీ సూ చ వారుణమ్ ॥6॥
పూర్వాభాద్రం సే సో దా దీ చోత్తరస్య దు శ ఛ థ।
దే దో చా చీ రేవతీ స్యా దిత్యేతా నామ తారకాః ॥7॥

కొందరికి, జన్మ నక్షత్రములు తెలియనపుడు, వారి పేర్లను బట్టి నక్షత్రములను నిర్ణయించాలి. ఆ పద్ధతి - ఒకరి పేరు చూడామణి. (వారికి నక్షత్రము తెలియదు.) మొదటి అక్షరము చూ కాబట్టి, అశ్వినీ నక్షత్రం మొదటి పాదము అని గ్రహించాలి. ఇలాగే **చే** అనే అక్షరంతో పేరు (ఉదా - చేతన, చైతన్య) ప్రారంభమైతే, అశ్విని రెండవ పాదమని గ్రహించాలి. నాలుగవ అక్షరము నాలుగవ పాదము అని ఈ ప్రకారముగ 27 నక్షత్రములకును చూచుకొనవలయును.

| | |
|---|---|
| 1. చూ చే చో ల - అశ్వినీ | 14. పే పో రా రి - చిత్త |
| 2. లీ లూ లే లో - భరణీ | 15. రూ రే రో తా - స్వాతీ |
| 3. అ ఇ ఉ ఏ - కృత్తికా | 16. తీ తూ తే తో - విశాఖ |
| 4. ఓ వా వీ వూ - రోహిణీ | 17. నా నీ నూ నే - అనూరాధ |
| 5. వే వో కా కి - మృగశిర | 18. నో యా యీ యూ - జ్యేష్ఠా |
| 6. కూ ఖ జ ఛ - ఆర్ద్రా | 19. యే యో బా బి - మూల |
| 7. కే కో హా హీ - పునర్వసు | 20. బూ ధ భా ఢ - పూర్వాషాఢ |
| 8. హూ హే హో డ - పుష్యమి | 21. బే బో జా జీ - ఉత్తరాషాఢ |
| 9. డీ డూ డే డో - ఆశ్రేష | 22. జు జే జో ఖ - శ్రవణం |
| 10. మా మీ మూ మే - మఘా | 23. గా గీ గూ గే - ధనిష్ఠ |
| 11. మో టా టీ టూ - పుబ్బ (పూర్వఫల్గునీ) | 24. గో సా సీ సు - శతభిషం |
| 12. టే టో పా పి - ఉత్తర (ఉత్తరఫల్గునీ) | 25. సే సో దా దీ - పూర్వాభాద్ర |
| 13. పూ ష ణ ఢ - హస్త | 26. దు శ ఛ థ - ఉత్తరాభాద్ర |
| | 27. దేదో చాచీ - రేవతీ |

## 7.21 దేశకాల సంకీర్తన

ప్రతి కర్మలోనూ దేశ కాలములను కీర్తించాలి అని మన ఆచారం విధిస్తున్నది. దేశకాలముల సంబంధమును బట్టి, మనకు సూర్యోదయ, సూర్యాస్తమానాలు తెలిసి, సన్ధ్యావన్దనాది కర్మానుష్ఠానం కుదురుతుంది. మరియు గ్రహణాది నిమిత్తాలు, గ్రహముల సంక్రమణ సమయాలు కూడ, దేశకాలముల సంబంధమును బట్టే తెలుస్తాయి. అంటే, ఈ స్థలంలో, ఈ సమయాన ఏమి జరుగుతున్నది, జరగబోతుంది అనే గణితాన్ని ఖగోళ శాస్త్రం ఆధారంగా జ్యోతిష్కులు చేస్తారు.

## దేశాన్తర కాల సంస్కారము

ప్రస్తుతం, మనం ఆచరించే భారత దేశముయొక్క కాలమానము, ఉత్తరప్రదేశ్ లోని గంగానదీ తీరాన వింధ్యావాసినీ క్షేత్రమువద్ద (కాశీ, ప్రయాగల మధ్యన) నిర్ణయించబడినది. (అతి విస్తీర్ణమైన దేశమునకు మధ్య రేఖగా, ఈస్థానమును నిశ్చయించారు. మరియు గంగా యమునా నదీమధ్యభాగమును ఆర్యావర్తమంటారనీ, పరమపవిత్రమైనది కాబట్టికూడ ఈ విధంగా మన పూర్వీకులు, స్వాతంత్ర్య సమయంలో నిశ్చయించి ఉండవచ్చు. అంతకు పూర్వం చాల కాలము ఉజ్జయినీ కాలగణనకు ముఖ్య స్థానంగా ఉండేది. మరియు స్థానిక సమయాన్ని సూచించే వేధశాలలు ప్రతి చోట ప్రభువులు ఏర్పాటు చేసేవారు. అదే విధంగా నేటి గడియారాలు కూడ భారత సాధారణ కాలమానాన్ని అనుసరించి నడుస్తున్నాయి.

పరిపాలనా సౌలభ్యానికీ, లౌకిక వ్యవహారాలకు ఈ సాధారణ సమయం ఉపయోగపడినా, వాస్తవస్థితికి భిన్నంగా ఉన్నందువల్ల, కర్మానుష్ఠానాదులలో మనం కొన్ని మార్పులు చేసుకోవాలి. అంటే, ఆ రేఖాంశకు (వింధ్యావాసినీ క్షేత్రానికి) పూర్వదిక్కున ఉండేవారి ఊరు, ఏ దిక్కులో ఎన్ని కిలోమీటర్ల దూరమున్నదో, దానిని బట్టి అన్ని నిముషాలు తగ్గించుకోవాలి. అలాగే వింధ్యావాసినీ క్షేత్రానికి పశ్చిమాన ఉండే ఊరు ఎన్ని కిలో మీటర్లు, ఏ దిక్కున దూరముంటే అన్ని నిముషాలు తగ్గించాలి. ఈవిధంగా చేసే మార్పులకు దేశాన్తర సంస్కారము అంటారు. ఎలా దేశాంతర సంస్కారం చేయాలో సూచించే పట్టిక, స్థానిక సూర్యోదయ సూర్యాస్తమానాల పట్టిక, పూర్ణిమ, చతుర్థి, తిథులు మరియు గ్రహణ సంక్రమణ సమయముల జాబితా పంచాంగాలలో ఉంటుంది. ఆ ప్రకారంగా మనం నిత్యకర్మలు, నైమిత్తిక కర్మలు ఆచరించాలి.

(పెద్ద భేదము లేదుకదా అని ఉపేక్ష చేయకుండా సకాలంలో చేస్తేనే సంపూర్ణమైన ఫలితం లభిస్తుంది.)

### 7.21.1 దేశము

ఏ కర్మ చెయ్యాలన్నా ఒక స్థలము అవసరం. దీనినే దేశము అంటారు. మనం ఉండే భూ భాగాన్ని గుర్తించేందుకు, దగ్గరలోని పుణ్య తీర్థాలనూ, పర్వతాలనూ, నదులనూ, సరోవరాలనూ (ఇతర భౌగోళికమైన గుర్తులను చెప్పుకుంటాం). ప్రసంగ వశాన, దేశము అంటే స్థలములను గురించి తెలుసుకుందాం. కాలమును గురించిన చిన్న ప్రమాణాలను (కొలతలను) తెలుసుకున్నాం. వీటికి సంబంధించిన పెద్ద ప్రమాణాలను కూడ తెలుసుకుందాం. మొదటగా దిక్కులను చెప్పుకుందాం.

**దశ దిక్కులు** - దిక్పాలకులు

నాలుగు ప్రధాన దిక్కులు. మిగిలిన నాలుగు మూలలను విదిక్కులని అంటారు.

1. పూర్వా (ప్రాచీ) దిక్ - **ఇన్ద్ర**
2. ఆగ్నేయ దిక్ - **అగ్ని**
3. దక్షిణ దిక్ - **యమ**
4. నైర్పతి దిక్ - **నిర్పతి**
5. పశ్చిమ దిక్ - **వరుణ**
6. వాయవ్య దిక్ - **వాయు**
7. ఉత్తర దిక్ - **కుబేర (సోమ)**
8. ఈశాన్య దిక్ - **ఈశాన**
9. ఊర్ధ్వ దిక్ - **బ్రహ్మా**
10. అధో దిక్ - **అనన్త**

## బ్రహ్మాండము, భూ మండలము

ఈ బ్రహ్మాండంలో భూమిపైన భువర్లోక, సువర్లోక, మహర్లోక, జన లోక, తపోలోక, సత్యలోకములున్నాయి, భూమికింద ఏడు లోకాలున్నాయి,. (అతల వితల సుతల తలాతల రసాతల మహాతల పాతాళములు.) ఈ చతుర్దశ భువనాలలో మధ్యభాగంలో ఉన్న భూమండలాన్ని ఐరావత, పుండరీక, వామన, కుముదాం—జన, పుష్పదంత, సార్వభౌమ, సుప్రతీకములనే ఎనిమిది దిగ్గజాలు పక్కలనుండి మోస్తున్నాయి. కింది భాగంలో వేయి పడగల ఆదిశేషువు మోస్తున్నాడు.

ఎనిమిది దిక్కులలోను అష్టదిక్పాలకులు పరిపాలిస్తున్నారు. ఈ భూమండలముపై ఏడు మహా సముద్రాలున్నాయి, మహేంద్ర, వలయ, సహ్యా, శుక్తిమత్, ఋక్ష, వింధ్య, పారియాత్రములనే ఏడు మహా పర్వతశ్రేణులున్నాయి. జంబూ, ప్లక్ష, కుశ, క్రౌంచ, శాక, శాల్మలి, పుష్కర ద్వీపములున్నాయి. వాటిలో మనం జంబూద్వీపంలో ఉన్నాము.

ఆ జంబూద్వీపంలో భారత, కింపురుష, హరి, ఇలావృత, భద్రాశ్వ, కేతుమాలా, హిరణ్యక, రమణక, కురు వర్షాలనే తొమ్మిది భూఖండాలున్నాయి. వాటిలో వేయి యోజనాల విస్తీర్ణం గల భరత వర్షమున్నది. మరియు ఇన్ద్ర, కశేరు, తామ్ర, గభస్తి, పున్నాగ, గన్ధర్వ, సౌమ్య, వరుణ, భరత ఖండములుండగా, వాటిలోని భరత ఖండములో (ఈనాటి భారత దేశములో) మనం నివసిస్తున్నాము. (ఈ వివరాలన్నీ మహాసంకల్పంలో చెప్పబడ్డాయి).

మేరు పర్వతం భూమండలానికి పైభాగంలో ఉన్న బిందువు. కాబట్టి, భూమిపైన ఏ ప్రాంతంలో ఉన్నా, మనం ఆ బిందువుకు కింద వైపునే ఉంటాం కాబట్టి, మేరువుకు దక్షిణ భాగమనే చెప్పుకోవాలి. ఆ పైన, మనం నివసించే ప్రదేశంలోని పుణ్యనదులను స్మరించి, ప్రసిద్ధమైన పుణ్యక్షేత్రాన్ని స్మరించుకుని, ఆ క్షేత్రానికి ఏవైపున ఉన్నామో చెప్పుకుని, సద్గురువు సన్నిధిలో లేక దైవ సన్నిధిలో ఈ పుణ్య కర్మను చేస్తున్నామని చెప్పుకోవాలి.

## కాల వివరణ

భూమండలంతో సహ సమస్త ప్రపంచాలనూ మహావిష్ణువు ఆజ్ఞప్రకారంగా బ్రహ్మ సృష్టించగా, ఆ బ్రహ్మయొక్క కాలాన్ని గురించి మనకు ఈ విధంగా మహ సంకల్పం బోధిస్తున్నది. ప్రస్తుత బ్రహ్మగారి పదవీకాలంలో రెండవ పరార్ధంలో, 50వ సంవత్సరంలో, మొదటి నెలలో మొదటి రోజున, పగలు రెండవ జామున, 13 ఘడియలు, 42 విఘడియలు గడవగా, మూడవ ముహూర్తంలో, మొదటి ప్రాణాయామ సమయంలో ఉన్న పురుహూతుడు అనే ఇంద్రుడి పదవీకాలంలో మనం జీవించియున్నాము.

ఆ ఇంద్రుడి పదవీ కాలంలో పార్థివ, కూర్మ, ప్రళయ, అనన్త, శ్వేతవరాహ, బ్రహ్మ, సావిత్ర కల్పాలుండగా, వాటిలోని శ్వేతవరాహ కల్పమిది. ఆ కల్పంలో స్వాయంభువ, స్వారోచిష, ఉత్తమ, తామస, రైవత, చాక్షుష, వైవస్వత, సూర్యసావర్ణి, ధర్మ సావర్ణి, దక్షసావర్ణి, రుద్ర సావర్ణి, బ్రహ్మ సావర్ణి, ఇన్ద్ర సావర్ణి, వేద సావర్ణి అనే పేర్లుగల 14మంది మనువుల కాలంలో వైవస్వత మనువుయొక్క కాలమిది. (మన్వంతరమంటే , ఒక మనువుకూ, మరో మనువుకూ మధ్యకాలం. అంటే, ఒక మనువు పదవీకాలమని అభిప్రాయం.)

ఆ మన్వంతరంలో 27మహాయుగాలు గడిచిపోగా 28 వ మహాయుగంలో ఉన్నాము.

ఇంతవరకు 17,28,000 సంవత్సరాలు గల కృతయుగము, 12,96,000 సంవత్సరాల త్రేతాయుగము, 8,64,000 సంవత్సరాల ద్వాపర యుగం గడిచిపోయాయి. ఇక 4,32,000 సంవత్సరాల నిడివి గల కలియుగం ప్రారంభమై సుమారుగా 5,000 సంవత్సరాలు గడిచాయి. వాటిలో ప్రభవాది 60 సంవత్సరాలలో, ఇన్ని సంవత్సరాలు గడిచిపోగా, ఈ సంవత్సరంలో, ఈ అయనంలో, ఈ మాసంలో, ఈ పక్షంలో, ఈ తిథినాడు, ఈ నక్షత్రముండగా, ఈ వారంనాడు, ఈ యోగ కరణాలలో, ఈ గోత్రంలో - ఈ నక్షత్రములో జన్మించిన ఈ పేరుగల నేను, ఈ కర్మను పరమేశ్వరుడి అనుగ్రహానికై చేస్తున్నాను అని సంకల్పం చేయాలి.

ఇంతటి విస్తారమైన దేశ కాలాల అవసరమేమిటి? వీటిని స్మరించడం వల్ల ప్రయోజనమేమిటని కొద్దిగా అలోచించాలి. అనేక లక్షల జన్మలనెత్తి, చివరికి పుణ్యవిశేషం వల్ల మనం ఈ మనుష్య జన్మనెత్తాము. కాబట్టి కాలాన్ని వృథా చేసుకోకుండా పరమాత్మ అనుగ్రహానికి ప్రయత్నించాలి అని మొదటి సందేశం.

పరమాత్మ ఇంతటి విశాల సృష్టి చేసినపుడు, నేను ఎంత అల్పుడను అని వినమ్రంగా భగవంతుడిని ఆరాధించాలి. నా ఆయుర్దాయం, శక్తి యుక్తులన్నీ పరిమితమే అని తెలుసుకుని గర్వం లేకుండా, అపరిమిత శక్తి సంపన్నుడైన భగవంతుడిని వేడుకోవాలి.

ఇలా నిష్కామంగా కర్మలు చేయడం అభ్యాసం చేసుకుంటూ, చేసిన కర్మఫలం **శ్రీ పరమేశ్వరార్పణ మస్తు** అని నిష్కపటంగా, నిష్కల్మషంగా భగవంతుడికి అర్పించినవాడికి పరమార్థం లభిస్తోంది.

**యత్కరోమి యదశ్నామి యజ్జుహోమి దదామి యత్।**

**యత్తపస్యామి వార్ష్ణేయ తత్కరోమి త్వదర్పణమ్॥**

ఇలా కర్మను చేసేవారు, పొరపాటున ఏదైనా లోపాలు చేసినా, మహర్షులందరూ ఆ దోషాలను పోగొట్టి కర్మలను సంపూర్ణం, సఫలం చేస్తారు. ఈ విషయాలను మనసారా భావన చేస్తూ భగవంతుడి అనుగ్రహాన్ని ప్రార్థిస్తూ కార్యక్రమాలను నిర్వహించాలి.

**మంగళం మహత్**

**జయ గురు దత్త**

# 5 అధ్యయన పద్ధతి

సాంప్రదాయికంగా, ఆచార్యుడివద్ద శిష్యుడు ఉపదేశం పొంది, కంఠస్థం చేయడమనే పద్ధతితో వేదము తరతరాలుగా కొనసాగుతోంది. కానీ కాలక్రమేణ, శిష్యుల బుద్ధిశక్తి మందగించడం వల్ల, ధారణాశక్తి తగ్గడం వల్ల, కొన్ని పద్ధతులను పెద్దలు ప్రవేశపెట్టారు. వీటికన్నిటికీ అతి ముఖ్యమైనవి ఆచార విచారాలు. ఇవి లేనిదే, మంత్రశక్తి సిద్ధించదు. ఆచారహీనుడైన వాడు ఎన్ని మంత్రాలు చదివినా, పవిత్రుడు కానేరడు.

## అధ్యయన నియమాలు

5.1 **సన్ధ్యావన్దనము** — ప్రతివాడు విప్రుడిగా ఉండాలంటే, ప్రతిపూట సంధ్యావందనం చేయాలి. దీనివల్ల శుద్ధి కలుగుతుంది. ప్రతిపూట తెలియక చేసిన పాపాలన్నీ తొలగిపోతాయి. ప్రారబ్ధకర్మల దుష్ఫలం తగ్గుతుంది. ఈ పరిశుద్ధత వల్ల పరమేశ్వరానుగ్రహం కలుగుతుంది.

5.2 **అగ్నికార్యం లేక సమిదాధానము** - దీని వల్ల బ్రహ్మచారికి ఆయుర్దాయం, వర్చస్సు, కీర్తి, శరీర బలము సిద్ధిస్తాయి. ఈ విధంగా అగ్నిని ఉదయం, సాయంత్రం ఉపాసించాలి.

5.3 నిత్య స్వాధ్యాయ **బ్రహ్మయజ్ఞం** - నిత్యం యజ్ఞ కర్మను అనుష్ఠించడం ఎవరికీ సాధ్యమవని పని. అందువల్ల వేదమే స్వయంగా స్వాధ్యాయమనే యజ్ఞాన్ని ఉపదేశించింది. స్వాధ్యాయమంటే, గురువువద్ద ఉపదేశం పొందిన మంత్రాలను, జ్ఞానాన్ని నిత్యం కొద్ది కొద్దిగా ఆమ్నాయం చేయాలి. ఇలా మననం చేయడం ద్వారా, ఈ మంత్రప్రవర్తకులైన మహర్షుల కృపకూ, మంత్రాధిష్ఠాతలైన దేవతల అనుగ్రహానికీ, వంశర్షులు, పితృదేవతల దయకూ పాత్రులవుతారు.

మరియు, పాపములు నశిస్తాయి. మానసిక సత్య నిష్ఠ, వాచిక సత్య దీక్ష కలుగుతాయి. ఈ విధంగా ప్రతిదినం ఉదయంగానీ, లేక మధ్యాహ్నం లోపల స్వాధ్యాయ రూపమైన బ్రహ్మయజ్ఞం చేసి, తరువాత దేవ - ఋషి - పితృ దేవతలకు తర్పణం చేయాలి. (తల్లిదండ్రులున్న వారు కూడ, శాశ్వతంగా పితృలోకానికి అధిదేవతలైన పితృదేవతలకు తర్పణం చేయాలి.)

5.4 యజ్ఞోపవీతాన్ని ధరించాలి. మరియు పై వస్త్రాన్ని అధ్యయన సమయంలో, తదితర దేవ కార్యాలలో,

పారాయణ, హోమం, పాఠం, అభిషేక సందర్భాలలో, కుడి చేతి కిందగా కప్పుకోవాలి. యజ్ఞోపవీతం ఎప్పుడైనా తెగితే, వెంటనే ముడివేసుకోవాలి. వెంటనే మరో కొత్త యజ్ఞోపవీతాన్ని విధిగా పూజించి ధరించాలి. ఒకవేళ ఆహారం తీసుకున్న తరువాత ఛిన్నమైతే, కొత్తది మార్చుకున్నా, తరువాత రోజు ఉదయం మళ్ళీ మరొకటి మార్చుకోవాలి. మరొకటి దొరకకపోతే, మరుసటిరోజు ఉదయంవరకు ఉపవాసం చేయాలి.

5.5. ప్రతిరోజు ఉదయం సూర్యోదయానికి ముందుగా కాలకృత్యాలు తీర్చుకుని, స్నానం చేసి నక్షత్రాలుండగానే అర్ఘ్యప్రదానం చేయడం ఉత్తమమైన కాలం. అప్పటినుండి సూర్యుడు ఉదయించేంతవరకు గాయత్రీ జపం చేసి, సూర్యబింబం పూర్తిగా కలబడగానే ఉపస్థానం చెప్పాలి.

5.6 గృహస్థులకు మధ్యాహ్న స్నానము కూడ విహితమైనది. సాయం స్నానం ఐచ్ఛికము.

5.7 మధ్యాహ్నం గృహస్థులు వైశ్వదేవం అనే భూతబలి కార్యక్రమాన్ని కూడ చేయాలి. తరువాత అతిథులకు భోజనం పెట్టి తాము తినాలి.

5.8 బ్రహ్మచారులు ఉప్పు, కారం, పులుపు లేని పదార్థాలు తినాలి. ఒకవేళ ఉన్నా, అతి తక్కువగా ఉన్న ఆహారం తీసుకుంటే గానీ బ్రహ్మచర్యం సిద్ధించదు.

5.9 అద్దం చూసుకోకూడదు. పాదరక్షలు, సింగారాలు, విలాస వస్తువులు వాడకూడదు. గురువుపట్ల భయ భక్తులు, విశ్వాసం కలిగి ఉండాలి. గురుపత్నిని తల్లితో సమానంగా భావించాలి. గురువు పిల్లలను తన తోబుట్టువులని పరిగణించాలి. వాస్తవానికి విద్యనిచ్చిన గురువు తండ్రి స్థానంలో ఉంటాడు.

5.10 అధ్యయన నియమం వేదాధ్యయన మంతటికీ సామాన్యాగా వర్తించినా, నూతన పాఠాలకు ముఖ్యంగా తప్పని సరిగా వర్తిస్తుంది. చతుర్దశినాటి అధ్యయనం శిష్యుడికీ, పూర్ణిమ మరియు అమావాస్య నాటి అధ్యయనం గురువుకూ, అష్టమి నాడు అధ్యయనం గురుశిష్యులకు హానికరం. పాడ్యమినాడు చదివితే అధ్యయనమే కుంటుపడుతుంది. వాస్తవానికి, ఈ పర్వదినాలలో ఇష్టి మొదలైన యజ్ఞకార్యాలు నిర్వహించాలి. అందువల్ల ఆచార్యుడు, చదివిన పాఠాలయొక్క వినియోగం ఎలా ఉంటుందో శిష్యుడికి చూపించేవి, మరియు అనుష్ఠానంలో వినియోగించేవి ఈ పర్వదినాలలోని కర్మలు.

5.11 అనధ్యాయ దినాలలో శిష్యుడు వేదాంగాలను అభ్యసించాలి. వేదాంగాలను చదవడం వల్ల, వర్ణాలను ఉచ్చరించే విధానము (శిక్ష), పదాల కూర్పు (వ్యాకరణం), వాక్యాల కూర్పు (ఛందస్సు), పదముల విశేషార్థాలు ( నిరుక్తం), యజ్ఞ కర్మలను నిర్వహించే సమయము, యజమానికి అనుకూలమైన మరియు ప్రతికూలమైన సమయాలు (జ్యోతిషం), మరియు కర్మలను అనుష్ఠించడానికి అవసరమైన ప్రయోగ పద్ధతి, యాగశాలా నిర్మాణ పద్ధతులు, ధర్మ - అధర్మ విచక్షణ (కల్ప సూత్రాలు) మొదలైన అత్యంత అవసరమైన విషయాలు బోధపడతాయి.

5.12 ఈ విధంగా, నియమంగా అధ్యయన క్రమంతో, సదాచారంతో అధ్యయనం చేసినవాడి మంత్రాలు వీర్యవత్తరంగా ఉంటాయి.

5.13 **స్వశాఖ** - అందరూ అన్ని శాఖలలోని మంత్రాలను అధ్యయనం చేసి, కంఠస్థం చేయలేరు కాబట్టి, వేదవ్యాస మహర్షి, వేద మంత్రాలను శాఖోపశాఖలుగా విభజించి, కొన్ని కొన్ని కుటుంబాలకు ఒకొక శాఖను కేటాయించారు. ప్రతివారు, వారి శాఖ ప్రకారంగానే, కర్మలను ఆచరించాలి.

5.14 ప్రతివారు స్వశాఖను ప్రథమంగా అధ్యయనం చేయాలి. ఇతర శాఖలను కారణాంతరాలవల్ల చదివినా, తమ శాఖ మంత్రాలనూ సంపూర్ణంగా అధ్యయనం చేసి తీరాలి. (కుదరకపోతే, కనీసం నిత్యోపయుక్తమైన మంత్రాలను, నిత్యకర్మానుష్ఠానాన్ని తమ శాఖ ప్రకారంగా చేసుకోవాలి.)

5.15 బ్రాహ్మణులకు సోముడు రాజనీ వేదము శాసించింది. అలాగే, ప్రత్యక్ష దైవం సూర్యుడు. కాబట్టి, చంద్ర, సూర్య గతులను బట్టి సాధారణంగా వేదాధ్యయనం జరుగుతూ ఉంటుంది. ప్రతిరోజు, సూర్యోదయ సూర్యాస్తమానాలను బట్టి, దైనందిన అధ్యయనము, చంద్ర గతిని బట్టి, పక్షంలో వేదపాఠాలు జరుగుతాయి. విదియ నాడు వేదపాఠాలు ప్రారంభమై, సప్తమి వరకు (6 రోజులపాటు) సాగి, మళ్ళీ నవమి నుండి త్రయోదశి వరకు (5 రోజులపాటు) పాఠాలు కొనసాగుతాయి.

5.16 **ఉపదేశం** - దీనిని సంథా లేక సంత అని అంటారు. సాధారణంగా గురువు ఒకసారి చిన్న చిన్న కూర్పులతో వర్ణాలను, పదాలను ఒకసారి చెప్పగా శిష్యులు రెండుసార్లు లేక మూడు సార్లు వాటిని మళ్ళీ ఉచ్చరిస్తారు. ఇలా పదిరోజులపాటు, పాఠం చెప్పగా శిష్యులకు పుస్తకం చూసి చదవగలిగిన శక్తి వస్తుంది.

(గత తరాలలో పుస్తకాల వాడకం లేనపుడు, శిష్యుడికి నోటికి వచ్చేంతవరకు గురువులు చెప్పించేవారు.)

5.17 **చేతులతో చేయవలసినది** స్వరాలు చెప్పేటప్పుడు, అక్షరాలు పలికేటప్పుడు తల ఊపకూడదు. శరీరం అటూఇటూ ఊగకూడదు. ఇంకా ముఖ్యంగా కుడి చేతితో స్వరం చూపే పద్ధతి ఉన్నది. దీనిసే **హస్తస్వరం** అంటారు. అనేక శాఖలలో ఆ విధానం లోపించినా, సామవేదంలోనూ, శుక్లయజుర్వేదంలోనూ ఈ పద్ధతులు కొనసాగుతూ ఉన్నాయి. అన్ని శాఖలవారు గురువులవద్ద నేర్చుకుని, హస్తస్వరముతోపాటుగా పఠించడం మంచిది.

మరియు వాక్యరూపంగా ఉన్న గ్రంథాన్ని అధ్యయనం చేసేటపుడు వాక్య సంఖ్యను వేళ్ళతో లెక్కపెట్టడం వల్ల ఎన్ని వాక్యాలు చెప్పామో అర్థమవుతుంది. తరువాత, వల్లె చెప్పేటప్పుడు కూడ గుర్తు ఉంటుంది. ఇలాగే, పదపాఠం వల్లె చెప్పేవారు, పదాల సంఖ్యను, దశకాల సంఖ్యను రెండు వేళ్ళతో లెక్కించాలి. చేతులతో, అనవసరమైన పనులు చేయకుండా మొదటినుండి అభ్యాసం చేయాలి. లేదా ఈ దురలవాట్లు, పెద్దయినాకూడ మిగిలి పోతాయి.

5.18 - గురువు చెప్పిన పాఠాన్ని శిష్యులు ఇద్దరిద్దరు లేక ఇంకా ఎక్కువ మంది జట్లుగా కూర్చుని, పదిరోజుల పాటు, రోజుకు పదిసార్లు వల్లిస్తారు. పెద్ద ప్రపాఠకాలను (పన్నాలను) చిన్న చిన్న విభాగాలుగా చేసుకుని వల్లె చెప్పి, గురువురు అప్పజెబుతారు. పదవరోజున మొత్తం పన్నమంతా పుస్తకం చూడకుండా గురువుకు వినిపించి, గురువు ఆమోదిస్తేనే శిష్యుడికి పాఠం అబ్బినట్లవుతుంది. లేకపోతే, పూర్తిగా నోటికి వచ్చేంతవరకు వల్లెలు చెప్పవలసినదే.

5.19 **ఆవృత్తులు** - ఇలా అప్పజెప్పిన పన్నాన్ని, తరువాత 10 రోజులపాటు కనీసం ఒకసారి శిష్యుడు చెప్పుకుంటాడు. ఇలా సుమారుగా 30రోజులపాటు, ప్రతి పన్నము అధ్యయనం చేసిన తరువాత, పై భాగాలను అధ్యయనం చేయాలి.

5.20 **పరీక్షలు** - అత్యంత విస్తారమైన ఈ వేదశాఖలను అధ్యయనం చేసేటపుడు శిష్యుడు ఎక్కడైనా పొరపడ వచ్చు. లేక గురువు చెప్పినపుడు దోషాలు దొర్లవచ్చు. కాబట్టి, పెద్దలకు వద్దకు వెళ్ళిగానీ, లేక వారు తమ వద్దకు వచ్చినపుడుగానీ, సంపూర్ణంగా పారాయణ చేసిగానీ, లేక వారడిగిన భాగాలను

చెప్పిగానీ తగిన సూచనలను శిష్యులు పొందాలి.

దీనివల్ల నిర్భయంగా చెప్పడం అలవాటవుతుంది. ఏమైనా దోషాలున్నా సరిదిద్దుకోవచ్చు. ఇది వ్యవస్థితంగా జరిగేందుకై, పరీక్షల వ్యవస్థ ఏర్పాటు చేయబడినది. వారి వారి గ్రంథాలను అధ్యయనం చేసిన తరువాత, పెద్దలైన విద్వాంసులు పరీక్షాధికారులుగా ఉన్న సంస్థలలో పరీక్షించబడి, యోగ్యతా ప్రమాణ పత్రం పొందే పద్ధతి లోకంలో చక్కగా సాగుతున్నది.

5.21 **జాగ్రత్తలు** సకాలంలో సంధ్యావందనం చేయకుండా అధ్యయనం చేయకూడదు. కటిక నేలపై కూర్చోకూడదు. ఆసనం మీద కూర్చునే అధ్యయనం చేయాలి. పుస్తకం నేలమీద పెట్టకూడదు. వ్యాసపీఠము పైన లేక కొద్దిగా ఎత్తుగా పెట్టి, నమస్కరించి అధ్యయనం ప్రారంభించాలి. పుస్తకాలు తెరిచిపెట్టి వెళిపోకూడదు. పుస్తకాన్ని వేదమాత సరస్వతీదేవి అనే గౌరవ భావనతో చూసుకుంటేనే చదువు అబ్బుతుంది. ప్రతిరోజూ చదువు మొదలుపెట్టేటప్పుడూ, ఆపేటప్పుడు, పాఠం మొదలు పెట్టినపుడు, పూర్తి చేసినపుడు గురువులకు సాష్టాంగ నమస్కారం చేసి కూర్చోవాలి. ఎవరైనా పెద్దలు వస్తే, తమ గోత్ర ప్రవరలు చెప్పి, నమస్కారం చేయాలి.

**ముగింపు** - ఈ విధంగా నియమంగా వేదాధ్యయనం 6 సంవత్సరాలనుండి 12 సంవత్సరాల వరకు చేసి, తరువాత వేదార్థమును సంపూర్ణంగా అధ్యయనం చేసేందుకై, అవసరమైన శాస్త్ర ప్రకరణ గ్రంథాలను చదివి, ఆ పైన వేద భాష్యాన్ని అధ్యయనం చేయాలి. అర్థం తెలుసుకుని మంత్రాలను పఠిస్తే సంపూర్ణమైన ఫలితం లభిస్తుంది. మరియు ఏ మంత్రం చదువుతున్నామో, ఆ దేవత, ఛందస్సు, ఋషి తెలుసుకుని పఠించాలని నియమం. ఇలా నియమాలను పాటిస్తూ ఎవరైతే వేదమంత్రాలను పఠిస్తారో, వారి వల్ల వంశము, ప్రాంతము పవిత్రమవుతాయి. వారికి పెట్టిన ప్రతి అన్నపుమెతుకు మహా ఫలాన్ని ఇస్తుంది. మరియు వారి పలికే ప్రతి అక్షరం భగవన్నామాన్ని చేసిన ఫలితాన్ని కలగజేస్తుంది.

అటువంటి **అధ్యయన సంపన్నులు** సాక్షాత్తుగా **శివ స్వరూపులవుతారు**. వారి అధ్యయనం **మంగళాన్ని** కలిగిస్తుంది. అందువల్ల నిరంతరం వేదమునే నియమంగా పఠించాలి. అనుసంధానం చేయాలి.

**వేదశ్శివో శివో వేదో వేదాధ్యాయీ సదాశివః। తస్మాత్ సర్వప్రయత్నేన వేదమేవ సదా జపేత్।।**